


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 124 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 31 డిసెంబర్ 2024 | వెల : 4/-




## పూజారులకు నెలకు రూ.18 వేల జీతం

- ఎన్నికల హామీ ప్రకటించిన అరవింద్ కేజ్రీవాల్
- గురుద్వారాల గ్రంథిలకు కూడా నెలకు రూ.18,000 వేతనం
- పూజారులు నిస్వార్థంగా సమాజానికి సేవ చేస్తున్నారు
- వారి ఆర్థిక శ్రేయస్సును ఎవరూ పట్టించుకోవడం లేదు
- రేపటి నుంచే రిజిస్ట్రేషన్ ప్రక్రియను నేనే ప్రారంభిస్తాను
- మీడియా సమావేశంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రకటన

# హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం

- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన
- మన్మోహన్ సింగ్ మరణం ఈ దేశానికి తీరని లోటు
- మౌనముని అంటూ ఎన్ని విమర్శలు వచ్చినా ఆయన తన సహనాన్ని కోల్పోలేదు
- దేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడంపైనే ఆయన దృష్టిసారించారు
- ఆర్థిక, రాజకీయ అంశాల్లో ఆదర్శంగా తీసుకునే వారిలో మన్మోహన్ సింగ్ మొదటి వరుసలో ఉంటారు




హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాడు అసెంబ్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం ఈ దేశానికి తీరని లోటు. మౌనముని అంటూ ఎన్ని విమర్శలు వచ్చినా ఆయన తన సహనాన్ని కోల్పోలేదు. దేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడంపైనే ఆయన దృష్టిసారించారు. ఆర్థిక, రాజకీయ అంశాల్లో ఆదర్శంగా తీసుకునే వారిలో మన్మోహన్ సింగ్ మొదటి వరుసలో ఉంటారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆనాడు పార్లమెంటు సభ్యులుగా మాతో పాటు ఆయన ఢిల్లీలో నిరసనలో పాల్గొన్నారని అన్నారు. పార్లమెంట్ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నిరసనలో పాల్గొనడం వారి నిరాడంబరతకు నిదర్శనం. ఉపాధి హామీ పథకం తెచ్చి పేదలకు 100 రోజుల పని కల్పించిన వ్యక్తి మన్మోహన్ సింగ్. ఫుడ్ సెక్యూరిటీ, సమాచార హక్కు చట్టాలను తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి ఆయన. 2013 భూసేకరణ చట్టం తెచ్చి భూమి లేని పేదలకు మేలు జరిగేలా చేశారు. - మిగతా3లో

## రాష్ట్రంలో 10 మంది ఐపీఎస్ అధికారులు బదిలీ




హైదరాబాద్

తెలంగాణలో తాజాగా 10 మంది ఐపీఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్ ఆఫీసర్లను బదిలీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ఏఎస్పీగా కాజల్(2021), రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని భువనగిరి ఏఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి(2021), ఆసిఫాబాద్ ఏఎస్పీగా చిత్తరంజన్(2022), కామారెడ్డి ఏఎస్పీగా బొక్కా చైతన్య(2022), జనగామ ఏఎస్పీగా పందిరే చైతన్య రెడ్డి(2022), భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్, కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా నగ్రాలే శుభం ప్రకాశ్(2022), నిర్మల్ ఏఎస్పీగా రాజేశ్ మీనా(2022), దేవరకొండ ఏఎస్పీగా పీ మౌనిక(2022) బదిలీ అయ్యారు.


## న్యూఇయర్ వేడుకలు... రాత్రి హైదరాబాద్‌లో ఆ ఫ్లైఓవర్లు క్లోజ్

సైబరాబాద్ పోలీసుల ఆంక్షలు

ఐటీ కారిడార్‌లోని ఫ్లైఓవర్ల మూసివేత

నేడు రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు మూసివేత

## అల్లు అర్జున్ బెయిల్ పిటీషన్ వాయిదా



- ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు జనవరి 3కు తీర్పు వాయిదా
- రెగ్యూలర్ బెయిల్ కోసం అల్లు అర్జున్ లాయర్లు ప్రయత్నం
- అల్లు అర్జున్ తరపున లాయర్ నిరంజన్ వాదనలు
- రెగ్యూలర్ బెయిల్ వస్తే అల్లు అర్జున్ పోలీసుల విచారణకు సహకరించదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు

## తెలంగాణ సీఎం రేవంత్ పాలన భేష్

- అనవసర రాద్దాంతం చేయవద్దు
- అభిమాని రేవతి చనిపోయిన విషయం తెలిసిన వెంటనే బాధితులను పరామర్శించాలి కానీ, గోటితో పోయే దాన్ని గొడ్డలి దాకా తెచ్చుకున్నారు
- అల్లు అర్జున్ మాత్రమే కాదు, వాళ్ల టీమ్ అయినా వెంటనే మృతిచెందిన వారి కుటుంబసభ్యులను కలిసి పరామర్శిస్తే సరిపోయేది
- చట్టం ఎవరికీ చుట్టం కాదని, ఇన్నీ స్థానంలో రేవంత్ రెడ్డి ఉన్నా అరెస్ట్ చేస్తారు
- పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు



### కమిషన్లకు అడ్డాగా

# మంత్రుల పేషీలు

ఇక్కడి కమిషన్లతో ఢిల్లీకి కప్పం కడుతున్నారు

పవన్ కామెంట్స్ పై బండి సెటైర్లు

పవన్‌కు రేవంత్ ఏ విషయంలో గొప్పగా కనిపించారు

ఆరు గ్యారంటీలని పక్కదారి పట్టించాలని చూస్తున్నారు

పుష్ప-3 రిలీజ్‌కు ముందే.. అల్లు అర్జున్‌కి రేవంత్‌రెడ్డి సినిమా చూపించారు



హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యామ్ కామెంట్స్‌పై.. కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. పవన్‌కు రేవంత్ ఏ విషయంలో గొప్పగా కనిపించారని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలని పక్కదారి పట్టించాలని చూస్తున్నారని విమర్శించారు. అల్లు అర్జున్, రేవంత్‌కి ఎక్కడ చెడిందోనని వ్యాఖ్యానించారు. పుష్ప-3 రిలీజ్‌కు ముందే.. అల్లు అర్జున్‌కి రేవంత్‌రెడ్డి సినిమా చూపించారని అన్నారు.

**కమిషన్లకు అడ్డాగా..**

'14శాతం కమిషన్ దగ్గర చెడిందేమో. ముగ్గురు మంత్రులు కమిషన్లు వసూలు చేస్తున్నారు. సచివాలయం, మంత్రుల పేషీలు కమిషన్లకు అడ్డాగా మారాయి. - మిగతా3లో



## మహిళల రక్షణకు చర్యలు తీసుకోవాలి

- తమిళనాడు గవర్నర్‌కు నటుడు విజయ్ వినతి
- రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని తాము ప్రభుత్వాన్ని కోరుతున్నాం
- తమిళనాడులో శాంతిభద్రతలకు విఘాతం కలిగింది
- రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రిలీఫ్ ఫండ్‌ను రిలీజ్ చేసేలా చర్యలు తీసుకోవాలి

# కమలం పార్టీలో నయా జోష్

- కొత్త సంవత్సరంలో కొత్త బాస్‌లు..
- ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ ఇప్పటికీ తాను అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోతుంది
- గతంతో పోలిస్తే కొన్ని దక్షిణాది రాష్ట్రాల్లో మెరుగ్గా ఉన్నా.. సొంతంగా బలపడే పరిస్థితి కనిపించడంలేదు
- తెలంగాణలో బీజేపీకి మంచి అవకాశాలు ఉన్నా.. ఆ పార్టీ చేస్తున్న తప్పిదాలు, అంతర్గత కుమ్ములాటల కారణంగా అధికారంలోకి వచ్చే అవకాశాలను చేజార్చుకుంటోంది



హైదరాబాద్

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశ వ్యాప్తంగా తన బలాన్ని పెంచుకునేందుకు మరిన్ని ప్రయత్నాలు చేస్తోంది. ముఖ్యంగా ఇప్పటివరకు అధికారంలోకి రాని రాష్ట్రాల్లో ఎలాగైనా పాగా వేయాలనే లక్ష్యంతో పావులు కదుపుతోంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ ఇప్పటికీ తాను అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోతుంది. గతంతో పోలిస్తే కొన్ని దక్షిణాది రాష్ట్రాల్లో మెరుగ్గా ఉన్నా.. సొంతంగా బలపడే పరిస్థితి కనిపించడంలేదు. తెలంగాణలో బీజేపీకి మంచి అవకాశాలు ఉన్నా.. ఆ పార్టీ చేస్తున్న తప్పిదాలు, - మిగతా3లో

# తెలంగాణ సీఎం రేవంత్ పాలన భేష్

**హైదరాబాద్ :** టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ అరెస్టుపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎట్టకేలకు స్పందించారు. అభిమాని రేవతి చనిపోయిన విషయం తెలిసిన వెంటనే బాధితులను పరామర్శించాలి కానీ, గోటితో పోయే దాన్ని గొడ్డలి దాకా తెచ్చుకున్నారంటూ చిట్ చాట్ లో పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అల్లు అర్జున్ మాత్రమే కాదు, వాళ్ల టీమ్ అయినా వెంటనే మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శిస్తే సరిపోయేదన్నారు. మానవతా ధృక్పథం లోపించినట్లు కనిపిస్తుందననారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పరిపాలపై పవన్ కళ్యాణ్ ప్రశంసలు కురిపించారు. రేవంత్ రెడ్డి కాబట్టే హీరో అయిన అల్లు అర్జెన్‌ను అరెస్టు చేయగలిగారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని, బన్నీ స్థానంలో రేవంత్ రెడ్డి ఉన్నా అరెస్ట్ చేస్తారని కామెంట్ చేశారు. తన పేరు చెప్పలేదని అల్లు అర్జున్ ను రేవంత్ రెడ్డి అరెస్టు చేశారని అనడం పెద్ద తప్పు అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ ఆ స్థాయి దాటిన బలమైన నేత అన్నారు. తెలుగు పరిశ్రమకు రేవంత్ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తోంది. పుష్ప 2 బెనిఫిట్ షోలు ఇవ్వడం, టికెట్ రేట్లు పెంపు నిర్ణయం సినిమాలను ప్రోత్సహించడమే అన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన, అల్లు అర్జున్ అరెస్టుపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖలు వైరల్ అవుతున్నాయి.



అసలే మెగా వర్సెస్ అల్లు ఫ్యామిలీ అని ఎప్పటి నుంచో ప్రచారంలో ఉంది. తామంతా ఒకటేనని వారు పలు ఈవెంట్లలో స్టేజీ మీద చెప్పేశారు. అల్లు అర్జున్ సినిమాల ప్రిరిలీజ్ ఈవెంట్లలో పవర్ స్టార్ పవర్ స్టార్ అని, లేక పవన్ కళ్యాణ్ పవన్ కళ్యాణ్ అని మెగా ఫ్యాన్స్ అరవడం తెలిసిందే. కెరీర్ మొదట్లో మెగాస్టార్ చిరంజీవి గురించి మాట్లాడిన అల్లు అర్జున్ గత కొన్ని సినిమాల నుంచి మెగా అనే ప్రభావం తగ్గిస్తూ వస్తున్నారు. పుష్ప సినిమాకు అల్లు అర్జున్‌కు జాతీయ ఉత్తమ నటుడు వచ్చిన తరువాత పవన్ కళ్యాణ్ ను స్పందన అడిగితే గంజాయి స్మగ్లింగ్ చేసే సినిమాకు జాతీయ అవార్డులు రావడం ఏంటోనని చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి.

ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో నంద్యాల ప్రచారంపై వివాదం

ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో పవన్ కళ్యాణ్ కోసం మెగాస్టార్ చిరంజీవి కుటుంబసభ్యులు తమ వీలు చూసుకుని ప్రచారంలో పాల్గొన్నారు. లేకపోతే నేరుగా పిఠాపురం వెళ్లి పవన్ కళ్యాణ్‌ను కలుసుకుని మద్దతు తెలిపారు. అందుకు భిన్నంగా పుష్ప 2 హీరో అల్లు అర్జున్ నంద్యాలకు వెళ్లి వైసీపీ అభ్యర్థికి మద్దతు తెలపడం వివాదాన్ని రాజేసింది. నంద్యాల సిట్టింగ్ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డికి మద్దతు తెలిపేందుకు అల్లు అర్జున్ నంద్యాలకు వెళ్లిన సమయంలో మెగా వర్సెస్ అల్లు ఫ్యామిలీగా సమీకరణాలు మారిపోయాయి. మరోవైపు పవన్ కళ్యాణ్ పార్టీ జనసేనకు మద్దతు తెలపలేదు కానీ, నంద్యాలకు వెళ్లి మరీ వైసీపీ వారిని కలవడం రాజకీయంగానూ దుమారం రేపింది. తెలంగాణ ప్రభుత్వం పుష్ప 2 సినిమాకు బెనిఫిట్ షోలు, టికెట్ల ధరల పెంపుపై ముందుగానే నిర్ణయం తీసుకోగా, ఏపీలో మాత్రం కాస్త ఆలస్యమైంది. పుష్ప 2 ప్రి రిలీజ్ జరుగుతున్న సమయంలో ఏపీ ప్రభుత్వం టికెట్ రేట్ల పెంపుతో పాటు బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వడం తెలిసిందే. ఇటీవల జరిగిన పుష్ప 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ చూసిన ఎవరికైనా అది నిజం కాదనిపిస్తుంది. ఎందుకంటే ఆ ఈవెంట్ కేవలం అల్లు ఈవెంట్ అని, మెగా ఫ్యామిలీ, మెగా అనే పదానికి సంబంధమే లేదన్నట్లుగా జరిగిందని అంతా గమనించారు. కానీ అల్లు అర్జున్ అరెస్ట్ అని తెలియగానే చిరంజీవి విశ్వంభర షూటింగ్ రద్దుచేసుకుని వెంటనే అల్లు అర్జున్ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. నాగబాబు సైతం వెళ్లారు. చివరగా జైలు నుంచి వచ్చాక అల్లు అర్జున్ కుటుంబంతో వెళ్లి చిరంజీవిని కలవడం చూసిన వారు ఆఫ్యామిలీ అంతా ఒకటేనని చూపిస్తున్నారు. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు టార్గెట్ చేసి చేసినవి కాకపోయినా, అదే అర్థం వస్తుందని నెటిజన్లు, ఐకాన్ స్టార్ ఫ్యాన్స్ రియాక్ట్ అవుతున్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అరెస్టైన అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ డిసెంబర్ 27న దాఖలు చేశారు. నాంపల్లి కోర్టు విధించిన 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ గడువు ముగియడంతో వర్చువల్‌గా కోర్టు విచారణకు నటుడు హాజరయ్యారు. హైకోర్టు అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ మంజూరుచేసిందని, రెగ్యూలర్ ఇవ్వాలని ఆయన తరఫు లాయర్ నిరంజన్ రెడ్డి నాంపల్లి కోర్టును కోరారు. నేడు పోలీసులు దాఖలు చేసిన బెయిల్ కౌంటర్ పిటిషన్ ను విచారించిన నాంపల్లి కోర్టు తీర్పును జనవరి 3కి వాయిదా వేసింది. ఇరుపక్షాల వాదనలు విన్న నాంపల్లి కోర్టు తీర్పును రిజర్వ్ చేయడంతో అల్లు అర్జున్ అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. నాంపల్లి కోర్టు ఆయనకు బెయిల్ ఇస్తుందా లేదా అనే చర్చ మొదలైంది.

# పూజారులకు నెలకు రూ.18 వేల జీతం

త్వరలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ తిరిగి విజయం సాధిస్తే దేవాలయాల పూజారులు, గురుద్వారాల గ్రంథి లకు నెలకు రూ.18 వేల వేత్తనాన్ని చెల్లిస్తామని ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. ఈమేరకు సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన మరో ఎన్నికల హామీని ఆయన వెల్లడించారు. "పురోహితులు, గ్రంథిలు మన మతపరమైన ఆచారాలకు సంరక్షకులుగా కొనసాగుతున్నారు. సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తున్నారు. దురదృష్టవశాత్తు వారి ఆర్థిక శ్రేయస్సును ఎవరూ పట్టించుకోలేదు. అందుకే మేము మళ్లీ అధికారంలోకి వస్తే నెలనెలా రూ.18,000 జీతం చెల్లిస్తాం. ఈ పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ రేపటి (మంగళవారం) నుంచి ప్రారంభమవుతుంది. హనుమాన్ ఆలయంలో నేనే స్వయంగా ఈ ప్రక్రియను



ప్రారంభిస్తాను" అని కేజ్రీవాల్ తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి అడ్డంకులు సృష్టించవద్దని బీజేపీని తాను అభ్యర్థిస్తున్నానని, ఈ ప్రక్రియను అడ్డగిస్తే పాపం చేసినట్లే అవుతుందని కేజ్రీవాల్ హెచ్చరించారు. పూజారులు, గ్రంథిలు మన దేవుళ్లకు వారధిగా ఉంటున్నారని కొనియాడారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఆప్ పార్టీ వరుసగా ఎన్నికల హామీలను ప్రకటిస్తోంది. ముందుగా సీనియర్ సిటిజన్ల కోసం 'సంజీవని' పథకం, ఆ తర్వాత 'మహిళా సమ్మాన్ యోజన', తాజాగా అర్చకులకు నెలవారీ వేతన పథకాన్ని మాజీ ముఖ్యమంత్రి ప్రకటించారు. సంజీవని యోజన కింద 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచిత ఆరోగ్య సంరక్షణ ఉంటుంది. మహిళా సమ్మాన్ యోజన పథకం కింద మహిళలకు నెలకు రూ.2,100 ఆర్థిక సాయం అందజేస్తామని ఆప్ పార్టీ ప్రకటించింది.


# కల్తీ నెయ్యి విషయం మర్చిపోకముందే...

**తెరపైకి పరకామణి వ్యవహారం**

**200 కోట్ల స్కామ్..**

**తిరుమల :** తిరుమల పరకామణిలో వందల కోట్ల దోపిడీ జరిగిందనే ఆరోపణలు.. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారాయి. దీని వెనుక.. గత ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందని ప్రస్తుత టీటీడీ బోర్డ్ మెంబర్ చెబుతుండటమే.. కొత్త చర్చకు దారితీసింది. రవి కుమార్ అనే వ్యక్తి.. పరకామణిలో నుంచి డాలర్లను దొంగిలించాడని.. తద్వారా వందల కోట్లు కూడబెట్టాడని ఆరోపిస్తున్నారు. అతను కేసుల పాలవకుండా కొందరు పెద్దలు రక్షించారనేదే.. ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.. ఈ కేసు మొత్తం.. సీవీ రవికుమార్ అనే వ్యక్తి చుట్టే తిరుగుతోంది. అతను తిరుమల పెద్ద జియ్యంగార్ మఠంలో క్లర్క్‌గా పనిచేస్తున్నారు. అంతేకాదు.. అధికారికంగా పరకామణి కార్యకలాపాల్ని పర్యవేక్షించే ప్రతినిధిగానూ ఉన్నారు. ఏప్రిల్ 29 2023న.. ఎప్పటిలాగే పరకామణిలో స్వామివారి హుండీ కానుకల లెక్కింపునకు హాజరయ్యారు. ఈ క్రమంలో తిరుమలేశునికి కానుకగా వచ్చిన అమెరికన్ డాలర్లను రవి కుమార్ దొంగిలించారు. తనలో దాచుకొని డాలర్లను బయటకు తీసుకెళ్తుండగా టీటీడీ విజిలెన్స్ ఏవీఎస్‌ఓ సతీష్ కుమార్‌కు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. అతని దగ్గర్నుంచి.. 72 వేల విలువైన అమెరికన్ డాలర్లను స్వాధీనం చేసుకున్నారు. తర్వాత తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రవికుమార్‌పై.. ఏవీఎస్‌ఓ సతీశ్ కుమార్ ఫిర్యాదు చేశారు. దాని ఆధారంగా.. అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తర్వాత విచారణలో భాగంగా రవి కుమార్ దగ్గర్నుంచి దొంగిలించిన కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. 2023 మే 30వ తేదీన.. అతనిపై ఛార్జ్ షీట్ కూడా ఫైల్ చేశారు. ఇక్కడిదాకా అంతా బాగానే ఉంది. ఇక్కడే.. కథ మరో మలుపు తీసుకుంది. రవికుమార్ విచారణ తర్వాత.. కొందరు పెద్దలు సీన్‌లోకి ఎంటరయ్యారనే చర్చ నడుస్తోంది. రవి కుమార్ నిరంతరం స్వామి వారి పరకామణి లెక్కింపునకు వెళ్లే వాడని, పెద్దజియ్యర్ మఠం ఉద్యోగి కాబట్టి.. అతనికి పెద్దగా తనిఖీలు ఉండకపోవడంతో.. భారీ మొత్తంలో చోరీకి పాల్పడ్డాడనే ఆరోపణలు ఉన్నాయి. అలా తిరుమల వేంకటేశునికి కానుకల రూపంలో అందిన కరెన్సీని దొంగిలించి.. దాని ద్వారా తిరుపతి, చెన్నై, బెంగళూరు, మహాబలిపురం, మైసూరులో.. వందల కోట్ల విలువైన ఆస్తులు కూడబెట్టాడని సమాచారం. ఈ వ్యవహారం బయటకొస్తే.. తిరుమల పెద్ద జియ్యర్ మఠానికి చెడ్డపేరు వస్తుందని.. ఈ విషయం బయటకు రాకుండా చేశారనే ప్రచారం జరుగుతోంది. కానీ.. అసలు విషయం వేరే ఉంది. రవికుమార్ ఆస్తులపై కన్నేసిన కొందరు బడా బాబులు.. అతని ఆస్తుల్ని బలవంతంగా అమ్మించి.. క్యాష్ చేసుకున్నారనే ఆరోపణలున్నాయ్. కొన్ని కొసరు ఆస్తుల్ని మాత్రం స్వామి వారి పేరుతో రాయించారని అంటున్నారు. టీటీడీ విజిలెన్స్ రిపోర్ట్‌లోనూ కొన్ని కీలక విషయాల్ని ప్రస్తావించారు. తిరుపతి, చెన్నైలో తమ పేరిట ఉన్న కోట్లు విలువైన ఆస్తుల్ని.. రవి కుమార్, అతని భార్య.. 2023 మే 19వ తేదీన తిరుమల తిరుపతి దేవస్థానానికి రాసిచ్చేశారు. శ్రీనివాసుడి మీద ఉన్న అపారమైన భక్తిశ్రద్ధలతోనే తమ ఆస్తుల్ని రాసిచ్చేస్తున్నట్లుగా.. రవికుమార్ దంపతులు రాతపూర్వకంగా తెలియజేశారు. ఈ ఎపిసోడ్ తర్వాత.. సెప్టెంబర్‌లో పరకామణిలో కరెన్సీ దొంగతనం కేసుకు సంబంధించి.. లోకాయుక్తలో రాజీకొచ్చారు. చోరీ కేసులో రాజీ పడటం ఏమిటనేదే.. అర్థంకాని విషయం. 2023 ఏప్రిల్ చివర్లో కేసు నమోదైతే.. సరిగ్గా నాలుగు నెలలకు లోకాయుక్తలో రాజీ పడటమేంటి? అనేదే అసలు డౌట్? ఈ నాలుగు నెలల గ్యాప్‌లోనే.. అప్పటి టీటీడీ పెద్దలు, కొందరు ఉన్నతాధికారులు పెద్ద వ్యవహారాన్నే నడిపారనే చర్చ ఉంది. ఈ కేసులో.. వందల కోట్లు చేతులు మారటం వల్లే.. టీటీడీ పెద్దలు, పోలీసు ఉన్నతాధికారులు సహకరించి ఉంటారనే ప్రచారం కూడా నడుస్తోంది. ఇక.. విజిలెన్స్ రిపోర్ట్‌లోనూ ఫిర్యాదుదారు ఏవీఎస్‌ఓ సతీశ్ కుమార్, నిందితుడు రవికుమార్ రాజీకి వచ్చారని.. తద్వారా కేసు మూసివేస్తున్నట్లుగా ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. పరకామణి వ్యవహారం సున్నితమైన అంశం కావడం, పైగా.. పెద్ద జియ్యంగార్ మఠానికి సంబంధించిన ఉద్యోగి ఇందులో ఇన్వాల్వ్ అయి ఉండటం వల్లే.. లోకాయుక్తలో ఇద్దరి మధ్య రాజీ కుదిరిందని విజిలెన్స్ రిపోర్ట్ ఇచ్చారు. ఇదే విజిలెన్స్ రిపోర్టులో.. మరో విషయాన్ని కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. పోలీసుల నుంచి వచ్చిన తీవ్రమైన ఒత్తిడి వల్లే.. లోకాయుక్తలో.. ఏవీఎస్‌ఓ సతీశ్ కుమార్ రాజీకి ఒప్పుకున్నారనే విషయాన్ని రిపోర్టులో తెలియజేశారు. అయితే.. పోలీసులు ఎందుకు ఇంతలా ఒత్తిడి చేశారనేది కూడా ఇప్పటికీ మిస్టరీగానే ఉంది. అసలు.. ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు.. పోలీసులు ఇంతలా ఒత్తిడి తెచ్చారనేది సస్పెన్స్‌గా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శాసనమండలిలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఈ విషయాన్ని ప్రస్తావించారు. దాంతో.. దేవాదాయశాఖ మంత్రి మాట్లాడుతూ.. పరకామణి ఇష్యూలో వంద కోట్లకు పైగా చేతులు మారాయన్నారు. టీటీడీ విజిలెన్స్ రిపోర్ట్ ప్రకారం.. పోలీసుల ఒత్తిడి వల్లే లోకాయుక్తలో రాజీ పడాల్సి వచ్చిందంటున్నారు. అంతేకాదు.. పరకామణిలో చోరీ కేసులో.. పోలీసులు బలహీనమైన సెక్షన్లు పెట్టారనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయ్యేవలం.. నిందితుడు రవికుమార్‌ని తప్పించేందుకే.. ప్రీ ప్లాన్డ్‌గా ఇలా చేశారనే ప్రచారం కూడా ఉంది. అందువల్ల.. ఈ వ్యహారంపై హైకోర్ట్ జడ్జితో విచారణ జరిపించి.. లబ్ధి పొందిన వాళ్లందరినీ జైలుకు పంపాలని ప్రస్తుత టీటీడీ బోర్డ్ మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. ఇక పోలీసుల ఒత్తిడి మేరకే.. లోకాయుక్తలో రాజీకి ఒప్పుకున్నామని విజిలెన్స్ ఇచ్చిన రిపోర్టే.. పరకామణి వ్యవహారంలో లబ్ధి పొందిన వారి మెడకు చుట్టుకుంటుందనే చర్చ జరుగుతోంది. తిరుమల పరకామణిలో 72 వేల విలువ చేసే అమెరికన్ డాలర్లు దొంగిలించి.. రవికుమార్ పట్టుబడ్డాడు. కానీ.. ఈ కేసు కేవలం ఆ 72 వేలకు సంబంధించింది మాత్రమే కాదు. దీని వెనుక.. వందల కోట్ల వ్యవహారం దాగుంది. అందుకోసమే.. ఈ రవికుమార్ కేసు ఎపిసోడ్‌పై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయ్. జియ్యర్ మఠానికి చెందిన ఉద్యోగిగా ఉన్న రవికుమార్.. కొన్నేళ్లుగా పరకామణిలో నుంచి డాలర్లు దొంగిలిస్తున్నాడనే విషయం క్లియర్‌గా అర్థమవుతోంది. అతనికి మిగతా వాళ్లలా తనిఖీలు ఉండకపోవడం.. అతనికి కలిసొచ్చింది. పైగా.. డాలర్లని చాలా తెలివిగా కొట్టేసేవాడు. ఆపరేషన్ ద్వారా తన కడుపుకే కోత పెట్టించుకొని.. అందులో విదేశీ కరెన్సీ తరలించారనే ప్రచారం కూడా ఉంది. అలా.. డాలర్లను మార్చి.. కోట్ల రూపాయలు వెనకేసినట్లు తెలుస్తోంది. ఇక్కడ సందేహం తలెత్తుతున్న మరో పాయింట్ ఏమిటంటే.. కేవలం 72 వేల విలువైన అమెరికన్ డాలర్ల కోసమైతే.. అతను తన ఆస్తుల్ని టీటీడీకి రాసి ఇవ్వడు. కేసును ఎదుర్కొంటాడు. నెల రోజుల్లో బెయిల్ కూడా వచ్చేస్తుంది. అయినా.. కోట్లు విలువైన ఆస్తుల్ని టీటీడీకి రాసిచ్చేశాడంటే.. కచ్చితంగా లోపాయికారిగా కొందరు పెద్దలకు డబ్బులు, ఆస్తులు ముట్టజెప్పాడనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా రవికుమార్, అతని భార్య రమ్య పేరుపై తిరుపతి పరిధిలో ఉన్న ఐదు ఆస్తుల్ని, చెన్నైలోని రెండు ఆస్తుల్ని టీటీడీకి రాయించేశారు కొందరు పెద్దలు. తిరుపతిలోని మంగళం సమీపంలో ఉన్న పసుపర్తి పనోరమ అపార్ట్‌మెంట్‌లోని 13 ఫ్లాట్స్, పీకే లే అవుట్‌లోని అశోక్ అపార్ట్‌మెంటులో ఓ ఫ్లాట్ టీటీడీకి రిజిస్టర్ చేయించేశారు. ఒకే అపార్ట్‌మెంట్‌లో 14 ఫ్లాట్‌లో కొన్నాడంటే.. రవికుమార్ ఏ స్థాయిలో పరకామణి నుంచి విదేశీ కరెన్సీ నొక్కేశాడో అర్థం చేసుకోవచ్చు. పరకామణిలో చోరీకి పాల్పడిన వ్యక్తికి సంబంధించిన ఆస్తుల్ని.. టీటీడీకి రాయించేశాం కాబట్టి.. అతని మీద కేసులవీ వద్దని.. లోక్ అదాలత్‌లో రాజీ చేశారు. అసలు.. ఓ నిందితుడు విరాళం ఇస్తే అప్పటి టీటీడీ పెద్దలు ఎలా తీసుకున్నారు? శ్రీనివాసుడి పరకామణిలో కొట్టేసిన విదేశీ కరెన్సీతో సంపాదించిన కోట్లు విలువ చేసే ఆస్తుల్ని.. మళ్లీ శ్రీవారికే విరాళం ఇవ్వడమేంటి? ఇవన్నీ కాదు.. పెద్ద జియ్యంగార్ మఠంలో క్లర్క్ స్థాయి ఉద్యోగి.. 40 కోట్లు విలువ చేసే ఆస్తుల్ని టీటీడీకి రాసిచ్చాడంటే.. అతనెలా సంపాదించి ఉంటాడు? ఈ విధంగా వచ్చే విరాళాల్ని ఎవరైనా ఒప్పుకుంటారా? అసలు.. టీటీడీ విజిలెన్స్ అధికారులపై పోలీసులు ఎందుకు ఒత్తిడి తీసుకొచ్చారు? ఈ మొత్తం వ్యవహారాన్ని వెనకుండి నడిపించిందెవరు? ఇప్పుడు ఇవే ప్రశ్నలు.. అన్ని వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయ్. పైగా.. ఇందులో ట్విస్ట్ ఏమిటంటే.. కేవలం కొన్ని ఆస్తుల్ని విరాళంగా ఇప్పించేసి.. రవికుమార్‌కు చెందిన మిగతా ఆస్తుల్ని.. కొందరు పెద్దలు కాజేశారనే ప్రచారం కూడా సాగుతోంది.

## అల్లు అర్జున్ బెయిల్ పిటీషన్ వాయిదా



**హైదరాబాద్ :** టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా పడింది. నేడు అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ పై విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు, బెయిల్ పై పోలీసులు దాఖలు చేసిన కౌంటర్ ను పరిశీలించింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు జనవరి 3కు తీర్పు వాయిదా వేసింది. అల్లు అర్జున్ కు నాంపల్లి కోర్టు 14 రోజుల జ్యుడిషీయల్ కస్టడీ విధించగా పోలీసులు ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించారు. అదేరోజు హైకోర్టులో వేసిన పిటిషన్ విచారించిన హైకోర్టు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ ఇవ్వడం తెలిసిందే. దాంతో రెగ్యూలర్ బెయిల్ కోసం అల్లు అర్జున్ లాయర్లు ప్రయత్నిస్తున్నారు. అల్లు అర్జున్ తరపున లాయర్ నిరంజన్ వాదనలు వినిపించారు. సంధ్యా థియేటర్ వద్ద జరిగిన ఘటనకు అల్లు అర్జున్ కు ఏం సంబంధం లేదు. రేవతి మృతికి నటుడు కారణమంటూ పోలీసులు నమోదు చేసిన కేసు చెల్లదు. బీఎన్ఎస్ సెక్షన్ 105 అల్లు అర్జున్ కు వర్తించదు. హైకోర్టు ఈ కేసులో ఇదివరకే అల్లు అర్జున్‌కు మధ్యంతర ఇచ్చింది. దాంతో రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలని నిరంజన్ రెడ్డి నాంపల్లి కోర్టులో వాదనలు వినిపించారు.

**పబ్లిక్ ప్రాసుక్యూటర్ వాదనలు ఇవీ..**

మహిళా అభిమానికి రేవతి మృతికి నటుడు అల్లు అర్జున్ ప్రధాన కారణం. థియేటర్ కు ఆయన ర్యాలీ, రోడ్ షోగా రావడంతోనే థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. నటుడికి బెయిల్ ఇస్తే తన పలుకుబడితో సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉంది. రెగ్యూలర్ బెయిల్ వస్తే అల్లు అర్జున్ పోలీసుల విచారణకు సహకరించడని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. అందుకే అల్లు అర్జున్ దాఖలు చేసిన రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ ని కొట్టివేయాలని న్యాయమూర్తిని కోరారు. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప 2 మూవీ డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 12 వేల స్క్రీన్లలో రిలీజ్ అయింది. అయితే డిసెంబర్ 4న హీరో అల్లు అర్జున్, రష్మిక మందన్నా ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య 70 ఎంఎం థియేటర్‌కు వెళ్లి పెయిడ్ ప్రీమియర్ షో చూశారు. అయితే అల్లు అర్జున్ రాక సందర్భంగా థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళా అభిమాని చనిపోగా, ఆమె కుమారుడు తీవ్ర అస్వస్థతతో సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. చిక్కడపల్లి పోలీసులు సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటపై కేసు నమోదు చేసి 18 మందిని నిందితులుగా చేర్చారు. ఏ 11గా అల్లు అర్జున్ ఉండగా, ఏ18గా పుష్ప 2 నిర్మాత ఉన్నారు. ఈ క్రమంలో డిసెంబర్ 13న చిక్కడపల్లి పోలీసులు అల్లు అర్జున్ నివాసానికి వెళ్లి అరెస్ట్ చేశారు. అనంతరం నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టగా రెండు వారాల రిమాండ్ విధించింది కోర్టు. అదే రోజు హైకోర్టులో దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్ విచారించిన హైకోర్టు నాలుగు వారాలపాటు మధ్యంతర బెయిల్ ఇచ్చింది.

## మహిళల రక్షణకు చర్యలు తీసుకోవాలి



తమిళనాడులో శాంతిభద్రతలకు విఘాతం కలిగిందని, శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని టీవీకే పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని తాము ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆయన చెప్పారు. ఈ మేరకు తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవికి విజయ్ ఒక వినతి పత్రం ఇచ్చారు. అదేవిధంగా తమిళనాడులో ఇటీవల తీవ్ర ప్రభావం చూపిన ఫెంగాల్ తుఫాను అంశాన్ని కూడా నటుడు విజయ్ తన పిటిషన్‌లో ప్రస్తావించారు. ఫెంగాల్ తుఫాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్రంగా ప్రభావితమైన వారికి ఇప్పటికీ సరైన రిలీఫ్ అందలేదని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రిలీఫ్ ఫండ్‌ను రిలీజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని నటుడు గవర్నర్‌ను కోరారు.

## 160,000 టెంట్లు, 150,000 టాయిలెట్లు, 1,250 కిలోమీ పైప్‌లైన్.. మహాకుంభ్‌కు అంతా సిద్ధం



**మహాకుంభ్‌నగర్:** జనవరి 13వ తేదీ నుంచి ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభ మేళా జరగనున్నది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. గంగా, యమునా, సరస్వతీ నదీ సంగమ ప్రదేశంలో జరిగే మహాకుంభ్‌కు లక్షల సంఖ్యలో జనం హాజరుకానున్నారు. పుణ్య స్నానాల కోసం వచ్చే భక్తులకు భారీ ఏర్పాట్లు చేశారు. రోడ్లు వెడల్పు చేసి, ఘాట్లను సమం చేసి, నది వద్ద టెంట్లు ఏర్పాటు చేసే అంశంలో కార్మికులు ఓ సైన్యంలా పనిచేస్తున్నారు. ప్రధాని మోదీ మన్‌కీ బాత్ ప్రోగ్రామ్‌లో దీనిపై మాట్లాడారు. ఐకమత్యానికి మహాకుంభ్ అని మోదీ ఆ ఈవెంట్‌ను వర్ణించారు. మహాకుంభ్ నుంచి తిరిగి వెళ్తూ.. ద్వేష, విభజన భావాన్ని వీడాలని సందేశం ఇచ్చారు. మహాకుంభ్ కా సందేశ్.. ఏక్ హెూ పూరా దేశ్ అని మోదీ అన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే మహాకుంభ్.. వచ్చే ఏడాది జనవరి 13వ తేదీన పౌశ పున్నమి రోజున ప్రారంభంకానున్నది. ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రితో మహాకుంభ్ ముగుస్తుంది.

ఆ పవిత్ర సమయంలో నదీ స్నానం చేసేందుకు దేశం నలుమూలల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు ప్రయాగ సంగమం వద్దకు చేరుకుంటారు. ఈ ఏడాది మహాకుంభ్ సమయంలో సుమారు 40 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. కోట్లాది మందికి తగిన రీతిలో ఏర్పాటు చేస్తున్నారు. సుమారు లక్షా 60 వేల టెంట్లను ఏర్పాటు చేశారు. సుమారు లక్షా 50 వేల టెయిలెట్లను నిర్మించారు. దాదాపు 15వేల మంది శానిటేసన్ వర్కర్లు పనిచేయనున్నారు. 1250 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్ వేశారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, రెండు వేల సోలార్ లైట్లు, మూడు లక్షల వృక్షాలను ఏర్పాటు చేశారు. సులభ స్నానాల కోసం తొమ్మిది పేమ్మెంట్ ఘాట్లు, ఏడు రివర్‌ఫ్రెంట్ రోడ్డు, 12 కిలోమీటర్ల తాత్కాలిక ఘాట్లను నిర్మిస్తున్నారు. ఏడు బస్టాండ్లను నిర్మిస్తున్నారు. ఆ ప్రాంతాన్ని సర్వాంగసుందరంగా తీర్చేందుకు స్ట్రీట్ పెయింటింగ్స్ చేస్తున్నారు. గత కొన్నేళ్ల నుంచి ప్రయాగ్‌రాజ్‌లో నదీ పరివాహక ప్రాంతం తగ్గిపోయింది. సుమారు 3200 ఎకరాల నదీ స్థలం ఆక్రమణకు గురైంది. కానీ ఆ స్థలాన్ని తిరిగి చేజిక్కించుకున్న ప్రభుత్వం దాదాపు 4 వేల హెక్టార్లలో ఏర్పాట్లు చేస్తున్నది. ఆర్థిక లావాదేవీలు స్మూత్‌గా సాగేందుకు అనేక ప్రాంతాల్లో బ్యాంకులు, ఏటీఎంలను ఏర్పాటు చేస్తున్నారు. హెల్త్‌కేర్‌కు అది ప్రాధాన్యత ఇస్తున్నారు. వంద బెడ్లతో సెంట్రల్ ఆస్పత్రిని సెటప్ చేస్తున్నారు. రెండు 20 పడకల సబ్ సెంటర్ ఆస్పత్రులను, 25 ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. 125 అంబులెన్సులు అందుబాటో ఉంటాయి. రాయ్‌బరేలీలోని ఎయిమ్స్ వైద్యులు నిత్యం అందుబాటులో ఉంటారు. మతపరమైన అకాడాలకు కూడా ప్రత్యేక టెంట్లను కేటాయించారు.

# తనకు ఈడీ నోటీసులు వచ్చిన మాట వాస్తవం

**తనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పసలేని కేసులు పెట్టారు**

**ఏసీబీ కేసులో మండిపడ్డ కేటీఆర్**



**హైదరాబాద్ :** ఫార్ములా–ఈ కార్ రేసు కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మరోసారి స్పందించారు. తనకు ఈడీ నోటీసులు వచ్చిన మాట వాస్తవమని అన్నారు. తనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పసలేని కేసులు పెట్టరాని మండిపడ్డారు. ఏసీబీ కేసులో బలం లేదని సీఎం రేవంత్ రెడ్డికి కూడా తెలుసు అని చెప్పారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పని తెలంగాణ హైకోర్టులో క్వాష్ వేశానని... తాను ఆశావాదిని అని తెలిపారు. హై కోర్టులో ఏం జరుగుతుందో.. రేపు తెలుస్తుందన్నారు. కేసులను లీగల్ గానే ఎదుర్కొంటానని. కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తాను మాట మార్చలేదని. ఈ కేసులో మెదటిరోజు చెప్పిన దానికి కట్టుబడి ఉన్నానని తేల్చిచెప్పారు. ఫార్ములా ఈ రేసుకు మంత్రి హోదాలోనే తానే డబ్బులు కట్టామన్నానని తేల్చిచెప్పారు. ప్రొసీజర్ ప్రకారం జరగకుంటే.. ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్, ఆర్బీఐ దగ్గరకు ఎందుకు పోలేదని ప్రశ్నించారు. కట్టిన ప్రతి పైసకు లెక్క ఉందని స్పష్టం చేశారు. డబ్బులు ముట్టినవారిపై కేసులు ఎందుకు పెట్టలేదని నిలదీశారు. ఇవాళ(సోమవారం) తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఈ ఏడాది చివరకు బీఆర్ఎస్ క్యాడర్‌లో విశ్వాసం, ఆత్మసైర్యం కన్పిస్తోందని చెప్పారు. 2024లో ప్రతికూలతలను తట్టుకుని నిలబడ్డామన్నారు. 2024 కాంగ్రెస్ ప్రభుత్వ ధోకా నామ సంవత్సరమని ఆరోపించారు. 2004లో బీఆర్ఎస్ పార్టీకి కొంత గడ్డు కాలం నడిచిందని అన్నారు. హామీల అమల్లో రేవంత్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల్లో నిరాశ కన్పిస్తుందని చెప్పారు. హామీలపై పెట్టుకున్న డెడ్‌లైన్లు కాంగ్రెస్‌కు శాపంగా మారాయని విమర్శించారు. కొత్త ఏడాదిలో రైతులను మోసం చేయటానికి రేవంత్ రెడ్డి ప్లాన్ చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఏడాది చివరకు బీఆర్ఎస్ క్యాడర్‌లో విశ్వాసం, ఆత్మసైర్యం కన్పిస్తోందని అన్నారు. 2024లో ప్రతికూలతలను తట్టుకుని నిలబడ్డామన్నారు. ఎప్పుడు బయటకు రావాలో మాజీ సీఎం కేసీఆర్‌కు తెలుసు అని చెప్పారు. 24ఏళ్లు కేసీఆర్ కష్టపడ్డారని... కాస్త రెస్ట్ తీసుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావుపై కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతోందని ధ్వజమెత్తారు. ఢిల్లీలో పీవీకి మెమోరియల్ కట్టాలని అసెంబ్లీలో తీర్మానం ఎందుకు చేయరని ప్రశ్నించారు. మరణంలో కూడా పీవీని కాంగ్రెస్ గౌరవించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పీవీ నరసింహారావుకు గౌరవం దక్కేవరకు రాజ్యసభలో బీఆర్ఎస్ కొట్లాడుతుందని అన్నారు. రేవంత్‌కు బీజేపీ ఎంపీలు రక్షణ కవచంగా మారారని ఆరోపించారు. అమృత్, సివిల్ సప్లై స్కాంలో కేంద్రం ఎందుకు విచారణ జరపదని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంట్లో ఈడీ రైడ్స్ జరిగితే.. కేంద్రమే కాపాడుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ కుంభకోణాలకు కేంద్రప్రభుత్వం సహకరిస్తుందని విమర్శలు చేశారు. 2025లో బీఆర్ఎస్ అధ్యక్షుడి ఎన్నిక, సంస్థాగతంగా కమిటీలు వేస్తామని అన్నారు. కోర్టులో కేసులు వేయించి లోకల్ బాడీస్‌లో బీసీల రిజర్వేషన్లు కోత విధించాలని రేవంత్ ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. లోకల్ బాడీస్‌లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. లోకల్ బాడీస్‌లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చేవరకు వదిలేది లేదని కేటీఆర్ హెచ్చరించారు.

# కమలం పార్టీలో నయా జోష్

-మొదటిపేజీ తరువాయి

అంతర్గత కుమ్ములాటల కారణంగా అధికారంలోకి వచ్చే అవకాశాలను చేజార్చుకుంటోంది. కర్ణాటకలో బలంగా ఉన్న బీజేపీ, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో తన బలాన్ని పెంచుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. తెలంగాణలోని పట్టణ ప్రాంతాల్లో బలం ఉండగా.. గ్రామీణ ప్రాంతాల్లో బలపడేందుకు ఆ పార్టీ శ్రమిస్తోంది. రానున్న కొత్త సంవత్సరమైనా దక్షిణాది రాష్ట్రాల్లో బలపడేందుకు బీజేపీ ఎత్తులకు పై ఎత్తులు వేస్తోంది. కొత్త సంవత్సరం బీజేపీ జాతీయ అధ్యక్షుడితో పాటు వివిధ రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులను నియమించనున్నారు. కొత్త అధ్యక్షులు అయినా ఆ పార్టీ కేడర్‌లో నయా జోష్ నింపి.. పార్టీ బలాన్ని పెంచుతారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.



**జనవరిలో కొత్త అధ్యక్షులు..**

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తిచేసుకుని, బూత్ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు కమిటీల ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించింది. ఇప్పటికే బూత్ స్థాయి కమిటీలను పూర్తిచేయగా, మండల, జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటుచేస్తున్నారు. జనవరి మొదటి వారంలో బీజేపీ వివిధ రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులను నియమించనున్నారు. ఆ తర్వాత రాష్ట్ర అధ్యక్షుడు కొత్త రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేస్తారు. రాష్ట్ర అధ్యక్షుల నియామకం తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడిని నియమించనున్నారు. ఈసారి దక్షిణాది రాష్ట్రాల నుంచి దళిత సామాజిక వర్గానికి చెందిన నేతను బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఏఐసిసి అధ్యక్షుడిగా కర్ణాటకు చెందిన మల్లికార్జున్ ఖర్గే ఉన్నారు. ఆయన దళిత సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో.. బీజేపీ సైతం అదే సామాజిక వర్గానికి చెందిన నాయకుడిని అధ్యక్షుడిగా నియమిస్తే ఎలా ఉంటుందనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ, ఏపీకి కొత్త అధ్యక్షులను నియమించే ఛాన్స్ ఉండగా.. ఏపీకి తిరిగి పురంధేశ్వరిని నియమిస్తారనే ప్రచారం జరుగుతోంది. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారనేది ఉత్కంఠగా మారింది. బీసీ సామాజిక వర్గానికి అవకాశం ఇస్తారని చర్చ జరుగుతుండగా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో ఎవరిని అదృష్టం వరిస్తుందనేది వేచి చూడాలి.

**కేడర్‌లో జోష్ నింపుతారా..**

తెలంగాణలో వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు హైదరాబాద్ మహా నగర పాలక సంస్థకు ఎన్నికలు జరగనున్నాయి. కొత్త సంవత్సరంలో తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడిని నియమించనున్నారు. గతంలో బండి సంజయ్‌ను అధ్యక్షుడిగా నియమించిన తర్వాత జరిగిన జీహెచ్ఎంసి ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటింది. బండి సంజయ్ కార్యకర్తల్లో జోష్ నింపడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో బలపర్చేందుకు కృషిచేశారు. కొత్త అధ్యక్షులు తెలంగాణలో బీజేపీని బలోపేతం చేస్తారా.. కేడర్‌లో జోష్ నింపుతారా అనేది రానున్న రోజుల్లో తేలనుంది.

# పోలీస్ శాఖలో ఏం జరుగుతోంది
# ఆత్మహత్యలు, బెదిరింపులు, ఆందోళనలు

**హైదరాబాద్ :** తెలంగాణ పోలీస్ శాఖలో వరుస ఆత్మహత్యలు కలకలం రేపుతున్నాయి. కానిస్టేబుల్, ఎస్సై స్థాయి ఉద్యోగులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. పని ఒత్తిడి, వ్యక్తిగత కారణాలు, ఉన్నతాధికారుల వేధింపులు...కారణాలు ఏమైనా కింది స్థాయి ఉద్యోగుల బలైపోతున్నారు. ఇటీవల కామారెడ్డి జిల్లాలో ఎస్, మహిళా కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ మూకుమ్మడి ఆత్మహత్యలు తీవ్ర సంచలనం అయ్యాయి. శాంతి భద్రతలు, ప్రజల రక్షణలో ముందుండే పోలీసులు గుండె చెదిరి నిలువునా ఉసురు తీసుకుంటున్న ఉదంతాలు చోటు చేసుకుంటున్నాయి. వరుస ఆత్మహత్యలు పోలీస్ వర్గాల్లో గుబులు పుట్టిస్తున్నాయి. భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో ఇటీవల ఓ ఎస్సైతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లు ఆత్మహత్యకు పాల్పడ్డారు. కామారెడ్డి జిల్లాలో ఎస్ఐ, మహిళా కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ మూకుమ్మడి ఆత్మహత్యల ఘటనపై పోలీస్ శాఖ సీరియస్ అయ్యింది. ఈ వ్యవహారంపై పోలీసు ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చే వరకు... ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారని, వారి మధ్య ఉన్న సంబంధాలపై పోలీస్ వర్గాల్లో చర్చ జరుగుతున్నా... ఎందుకు నిఘా పెట్టలేకపోయారని నిలదీసినట్లు తెలిసింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఎస్పీ సింధూశర్మను రాష్ట్ర పోలీసుశాఖ ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈ కేసు విచారణకు ఎస్పీ మూడు టీమ్ లను ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఈ కేసు విచారణకు కాల్‌డేటా, వాట్సాప్ చాటింగ్, సీసీ ఫుటేజీ, పోస్టుమార్టం రిపోర్టులు కీలకం కానున్నాయని పోలీస్ వర్గాలు చెబుతున్నాయి. బిక్కనూరు ఎస్సై సాయి కుమార్, బీబీపేట పోలీస్ స్టేషన్ లో పనిచేస్తోన్న కానిస్టేబుల్ శ్రుతి, బీబీపేట సహకార సంఘంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న నిఖిల్ అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువులో వీరి




మృతదేహాలు గుర్తించారు. ఒడ్డున వారి వస్తువులు కనిపించడంతో పోలీసులు చెరువులో గాలింపు చేపట్టగా.. శ్రుతి, నిఖిల్, సాయి కుమార్ మృతదేహాలను లభ్యమయ్యాయి. మూకుమ్మడి సూసైడ్ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం అయ్యింది. వరుస ఆత్మహత్యల నేపథ్యంలో పోలీసులకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే అవగాహన సదస్సులు పెట్టించాలని పోలీస్ శాఖలో కొందరు సూచిస్తున్నారు. పని ఒత్తిడి, ఆఫీసర్లు, సిబ్బంది మధ్య కో ఆర్డినేషన్, ఆర్థిక ఇబ్బందులు, పర్యవేక్షణపై పర్సనాలిటీ డెవలప్మెంట్ పై పలు సూచనలు ఇవాలని కోరుతున్నారు. ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావని, సమస్యలుంటే పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు ధైర్యం ఇచ్చే పోలీసులు...సమస్యలను ఎదుర్కొనే ధైర్యం కోల్పోవడం వాస్తవ పరిస్థితులకు అద్దం పడుతున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల టీజీఎస్పీ పోలీసుల ఆందోళనలు చేశారు. సెలవుల విషయంలో ప్రభుత్వం తెచ్చిన సర్కులర్ పోలీసుల ఆగ్రహానికి కారణమైంది. ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలని పోలీసులు రోడ్డెక్కారు. స్పెషల్ పోలీస్ బృందాల్లో క్షేత్రస్థాయి పనిచేసే వారి సంఖ్యను పెంచాలని, వారికి సెలవుల విధానాన్ని పునర్వ్యవస్థీకరించాలని ఈ ఏడాది అక్టోబర్ 10న ప్రభుత్వం ఓ సర్క్యులర్ జారీ చేసింది. గతంలో ఉన్న 15 రోజులకు నాలుగు రోజుల సెలవు విధానానికి బదులుగా ఒక నెలలో వరుసగా 26 రోజులు డ్యూటీలు చేయాల్సి ఉంటుందని సర్క్యులర్ లో పేర్కొన్నారు. అవసరమైతే అదనంగా మరికొన్ని రోజులు కూడా విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సర్క్యులర్‌ను వ్యతిరేకిస్తూ టీజీఎస్పీ సిబ్బంది ఆందోళన చేశారు. చివరకు ప్రభుత్వం ఈ సర్క్యులర్ ను వెనక్కి తీసుకుంది. పని ఒత్తిడి, పనిప్రదేశాల్లో వేధింపులు, వ్యక్తిగత సంబంధాలు.. ఆత్మహత్యలకు దారితీస్తున్నాయని ఇటీవల ఘటనలతో నిర్ధారణ అవుతోంది. పోలీసులపై ఒత్తిడి తగ్గించేందుకు శాఖపరమైన అవగాహన కార్యక్రమాలు, నిపుణుల మోటివేషనల్ ప్రోగ్రామ్స్ తరచుగా ఏర్పాటు చేయాలన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## న్యూఇయర్ వేడుకలు...
## రాత్రి హైదరాబాద్‌లో ఆ ఫ్లైఓవర్లు క్లోజ్

రేపు రాత్రి న్యూఇయర్ వేడుకల సందర్భంగా సైబరాబాద్ పోలీసులు ఆంక్షలు విధించారు. మంగళవారం రాత్రి ఐటీ కారిడార్‌లోని ఫ్లైఓవర్లను మూసివేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. డిసెంబర్ 31 రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఇవి మూసివేస్తున్నట్లు చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డుపై భారీ వాహనాలు, ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలను మాత్రమే అనుమతిస్తారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపడతారన్నారు. న్యూఇయర్ సమయంలో మద్యం సేవించిన వారికి పబ్‌లు, బార్ల యజమానులు ప్రైవేటు వాహనాలు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. మరోవైపు, న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో డిసెంబర్ 31న రాత్రి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలంగాణ ఫోర్ వీలర్స్ సంఘం ప్రకటించింది. 500 కార్లు, 250 క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయన్నారు.

**మెట్రో ప్రయాణ వేళల్లో మార్పులు**

నూతన సంవత్సరాది సందర్భంగా మెట్రో ప్రయాణ వేళల్లోనూ మార్పులు చేశారు. రేపు అర్ధరాత్రి 12.30 వరకు మెట్రో సర్వీసులను పొడిగిస్తూ ఎల్ అండ్ టీ మెట్రో నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఎల్ అండ్ టీ మెట్రో వెల్లడించింది. ప్రతి కారిడార్‌లో చివరి మెట్రో స్టేషన్ నుంచి ఆఖరి సర్వీస్ అర్ధరాత్రి 12.30 గంటలకు బయలుదేరుతుందని తెలిపింది.

## హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం

-మొదటిపేజీ తరువాయి

2006 అటవీ హక్కుల చట్టాన్ని తీసుకొచ్చిన వ్యక్తి మన్మోహన్. అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆయన చట్టాలు తీసుకొచ్చారు. అలాంటి గొప్ప మానవతావాదిని కోల్పోవడం దురదృష్టకరం. ఆయన తీసుకొచ్చిన సరళీకృత విధానాలు దేశం దశ–దిశను మార్చాయి. దేశానికి ఆయన మాజీ ప్రధాని, మాజీ ఆర్థిక మంత్రి...కానీ తెలంగాణకు ఆయన ఆత్మబంధువు. తెలంగాణకు పురుడుపోసిన వ్యక్తిగా అయన్ను ఇక్కడి ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారు. దేశానికి మన్మోహన్ చేసిన సేవలు చిరస్మరణీయం. దేశానికి ఆయన చేసిన సేవలకు మన్మోహన్ సింగ్ కు భారత రత్న ఇవ్వాలని తీర్మానం చేస్తున్నాం. పార్టీలకు అతీతంగా మన్మోహన్ గారి పట్ల ఏకాభిప్రాయం వ్యక్తం చేయాల్సిన అవసరం ఉంది. మన్మోహన్ సింగ్ గారితో జైపాల్ రెడ్డి గారికి ఎంతో సన్నిహిత సంబంధం ఉంది. ఆయన నాయకత్వంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్. అలాంటి ఆయనకు హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నాం. ఆయన విగ్రహం ఎక్కడ ఏర్పాటు చేస్తే బాగుంటుందో సభ్యుల సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుతున్నాం. తెలంగాణ గడ్డపై మన్మోహన్ సింగ్ విగ్రహం పెట్టడం సముచితం అని మేం భావిస్తున్నామని అన్నారు.

## కమీషన్లకు అడ్డాగా మంత్రుల పేషీలు



-మొదటిపేజీ తరువాయి

ఇక్కడి కమీషన్లతో ఢిల్లీకి కప్పం కడుతున్నారు. మంత్రులందరికీ సీఎం కావాలని ఉంది. ఢిల్లీకి డబ్బులు పంపడం వల్లే సీఎం పదవి నిలబడుతోంది' అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. అల్లు అర్జున్ వ్యవహారం గోటితో పోయేదానికి గొడ్డలి వరకూ తెచ్చారు. రేవంత్ రెడ్డి డైనమిక్ లీడర్. వైసీపీ ప్రభుత్వంలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం లేదు. బెనిఫిట్ షోలు అధిక ధరలు ఉనప్పుడు కలెక్షన్స్ వస్తాయి. సలార్, పుష్పా సినిమాలకు అందుకే రికార్డ్ కలెక్షన్లు వచ్చాయి. అంచనాలు ఎక్కువగా ఉన్న సినిమాలకు ఫాన్స్ ఎక్కువగా వస్తారు. సినిమా థియేటర్లకు హీరోస్ వెళ్లడం వల్ల ఇబ్బందులు వస్తాయి. నేను మొదట్లో మూడు సినిమాలకి వెళ్లి పరిస్థితి అర్థం చేసుకుని ఆగిపోయాను' అని పవన్ కల్యాణ్ వివరించారు'అల్లు అర్జున్‌కు స్టాఫ్ చెప్పి ఉండాల్సింది. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం సాఫ్ట్‌గా వెళ్లి ఉంటే బాగుండేది. చనిపోవడం చాలా బాధాకరం. ఘటన జరగ్గానే సినిమా హీరో లేదా నిర్మాతలు లేక దర్శకుడు వాళ్ల ఇంటికి వెళ్లి సపోర్ట్ ఇవ్వాల్సింది. మీ బాధలో మేమున్నాము అని భరోసా ఇవ్వాల్సింది. అల్లు అర్జున్ వెళ్లడం కుదరకపోయినా.. మిగిలిన వాళ్లు వెళ్లాల్సింది. అలా వెళ్లకపోవడం పొగరు అనుకుంటారు. ఆ కుటుంబానికి జరిగిన నష్టానికి మద్దతు ఉండాలి' అని పవన్ అభిప్రాయపడ్డారు.

**రేవంత్ బాగా ప్రోత్సహించారు..**

'రేవంత్ రెడ్డి సినిమా రంగాన్ని బానే ప్రోత్సహించారు. బెనిఫిట్ షో అధిక ధరలకు అనుమతి ఇచ్చారు కదా. రేవంత్ రెడ్డి పేరు చెప్పలేదని అలా చేశారని అనుకోవడం లేదు. రేవంత్ రెడ్డి అలాంటి వాటినన్నింటినీ మించిన నాయకుడు. రేవంత్ రెడ్డి నాకు చాలా కాలంగా తెలుసు. వన్స్ కేసు నమోదు అయ్యాక చట్ట ప్రకారం జరిగిపోయింది. రేవంత్ రెడ్డిని తప్పు బట్టలేము. ఆస్థానంలో ఎవరున్నా చట్ట ప్రకారం ఫాలో అవుతారు. లాలూచీ పడితే మీడియా, ప్రజలు తిట్టారా. అది పెద్ద డిఫికల్ట్ సిచ్యుయేషన్' అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

## సత్య నాదెళ్లతో రేవంత్ భేటీ



**హైదరాబద్ :** తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల సాధనపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల గూగుల్ ప్రతినిధులు కూడా సీఎం ను కలిసి హైదరాబాద్ నగరంలో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఓ వైపు పాలన, మరోవైపు పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందడుగు వేస్తున్నారు. తాజాగా పెట్టుబడుల విషయంలో తెలంగాణ సర్కార్ మరింతగా దూసుకు పోతుందని చెప్పవచ్చు. అందుకు ప్రధాన కారణం కార్పొరేట్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు నిర్ణయం తీసుకోవడమే. సీఎం రేవంత్ రెడ్డిని మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా తెలంగాణలో పెట్టుబడుల అంశం వీరి మధ్య చర్చకు వచ్చిందని సమాచారం. అయితే తెలంగాణలో 6 డేటా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. అలాగే సీఎం భేటీలో స్కిల్ యూనివర్సిటీ, ఏఐ క్లౌడ్ కంప్యూటింగ్‌పై చర్చ సాగింది. పెట్టుబడులకు అనువైన రాష్ట్రంగా తెలంగాణ రూపుదిద్దుకోవడంతో వరుసగా పెట్టుబడులు వస్తున్నాయని కాంగ్రెస్ నాయకులు తెలుపుతున్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ గురించి తెలుసుకున్న సత్య నాదెళ్ల అదొక బృహత్తర కార్యక్రమంగా పేర్కొన్నారు. వృత్తి నైపుణ్యత సాధించడం ద్వార, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎంతో సత్య నాదెళ్ల భేటీలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు కూడ పాల్గొన్నారు.


# సంపాదకీయం

## మళ్లీ కవ్విస్తున్న చైనా

భారత్ అభివృద్ధి చెందుతున్న విషయాన్ని చైనా జీర్ణించుకోలేకపోతోంది భారత్‌ను ఇబ్బందులు పెట్టే చర్యలకు చైనా సిద్ధమవుతోంది. ఒకవైపు భారత్ సరిహద్దు దేశాలను చంకనెత్తుకొని, రెచ్చ గొడుతూనే.. మరోవైపు, భారత్‌ను పరోక్షంగా ఇబ్బందులు పెట్టే చర్యలు చేస్తోంది. భారత సరిహద్దుకు సమీపంలో బ్రహ్మపుత్ర నదిపై ప్రపంచంలోనే అతి పెద్ద హైడ్రోపవర్ డ్యామ్‌ను నిర్మిస్తోంది. దీనితో, భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలైన అసోం, అరుణాచల్‌ప్రదేశ్‌లు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. చైనా వంకర బుద్ధి ఎప్పటికీ మారదేమో అన్నట్లే ఉంది. స్నేహం నటిస్తూనే గోతులు తీయడంలో చైనా చాకచక్యంగా వ్యవహరిస్తోంది. ఇటీవల, భారత్, చైనా బోర్డర్‌లో ఉన్న ఉద్రిక్తతలపై శాంతి ఒప్పందానికి ఓకే చెప్పిన చైనా.. ఆ తర్వాత, తన అసలు రూపాన్ని బయటపెట్టింది. ఇప్పటికే పాకిస్తాన్‌తో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్న చైనా.. భారత్‌ను ఇబ్బంది పెట్టే విధంగా పాకిస్తాన్ నడుచుకోడానికి ఉసిగొల్పుతుంది. తాజాగా బంగ్లాదేశ్‌లో నెలకొన్న అంతర్గత సమస్య వెనుక కూడా చైనా కుట్ర దాగి ఉందనీ.. భారత్‌తో ఉన్న సత్సంబంధాలు క్షీణించేలా చైనా పావులు కదిపిందనే ప్రచారం జరుగుతోంది. మాల్దీవుల్ని, శ్రీలంకను కూడా కంట్రోల్ చేసే దిశగా చర్యలు చేపట్టింది.ఒకవైపు భారతదేశం చుట్టూ ఉన్న దేశాలతో వ్యాపార, వాణిజ్య, దౌత్యపరమైన సత్సంబంధాలను కొనసాగిస్తూ ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తూనే.. మరోవైపు యుద్ధం వస్తే భారత్‌ను ఇక్కట్లకు గురి చేసే కీలక నిర్ణయాన్ని చైనా తీసుకుంటోంది. అరుణాచల్ ప్రదేశ్‌కు దగ్గరగా బ్రహ్మపుత్ర నదిపై అతిపెద్ద డ్యామ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ప్రపంచంలోనే అతిపెద్ద జల విద్యుత్తు డ్యామ్‌గా పేరున్న ఈ డ్యామ్.. త్రీ గోర్జెస్ డ్యామ్ కంటే మూడు రెట్లు పెద్దదిగా నిర్మించనుంది. తాజాగా, ఈ డ్యామ్ నిర్మాణానికి చైనా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. టిబెట్ ప్రాంతంలో భారత సరిహద్దుకు సమీపంలో ఈ డ్యామ్ నిర్మించేందుకు చైనా సిద్ధమవుతోంది.టిబెట్ తూర్పు అంచులో ఉన్న యార్లగు జాంగ్పో నది దిగువ భాగంలో ఈ జలాశయాన్ని నిర్మించనున్నట్లు చైనా మీడియాలో కథనాలు వెలువడ్డాయి. 137 బిలియన్ డాలర్ల వ్యయంతో ప్రపంచంలోనే అతిపెద్దన్ర్నా ప్రాజెక్టుగా ఈ డ్యామ్ నిలుస్తుందని పేర్కొంటున్నారు. ఈ ప్రాజెక్టు విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం 300 బిలియన్ కిలోవాట్ అవర్స్ అని.. 2020లో చైనా పవర్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ అంచనా వేసింది. ప్రస్తుతం చైనాలో ఉన్న అతిపెద్దదైన త్రీ గోర్జెస్ డ్యామ్ సామర్థ్యం 88.2 విలియం కిలోవాట్ అవర్స్. అంటే కొత్త డ్యామ్ సామర్థ్యం దానికి మూడు రెట్లు అధికం. హిమాలయాల్లో పుట్టిన బ్రహ్మపుత్ర నది భారత్‌లోకి ప్రవేశించే ముందు అర్ధచంద్రాకారంలో వంగి ప్రవహిస్తుంది.నది పెద్ద యూటర్న్ తీసుకొని ఆరుణాచల్ ప్రదేశ్, అసోం గుండా బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. యూటర్న్ తీసుకునే ప్రాంతంలో భారీ లోయ దగ్గర ఈ డ్యామ్ నిర్మించాలని చైనా నిర్ణయించింది. 137 బిలియన్ డాలర్ల ఖర్చుతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి ఖరీదైన, భారీ ప్రాజెక్టుగా నిలుస్తుంది. అలాగే, బ్రహ్మపుత్ర నది అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రవేశించడానికి ముందు సుమారు 3 వేల మీటర్ల దిగువకు ప్రవహిస్తుంది. ఇక్కడ ప్రాజెక్టు నిర్మిస్తే భౌగోళికంగానూ చైనాకు అనుకూలంగా ఉంటుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే వీలుండటం వల్ల ఇక్కడే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని చైనా భావిస్తున్నట్లు తెలుస్తోంది.యార్లాంగ్ జాంబ్పో నదిపై ప్రాజెక్టు నిర్మించాలని అనుకుంటున్న ప్రాంతం ప్రపంచంలోనే అత్యధిక జల విద్యుత్తును ఉత్పత్తి చేయగలిగే అవకాశం ఉన్నవాటిలో ఒకటి అని చైనా పవర్ కన్స్ట్రక్షన్ అంచనా వేసినట్లు తెలుస్తోంది. అయితే, జల విద్యుత్ ఉత్పత్తి కోసం బ్రహ్మపుత్ర నదిలోని సగం నీటిని దారి మళ్లించేందుకు 20 కిలోమీటర్ల పొడవైన సొరంగాలు? నాలుగు నుంచి ఆరు వరకు తవ్వాలని చైనా ప్లాన్ వేస్తోంది. నమ్ చా బార్వా కొండల్లో తవ్వే ఈ సొరంగాలు ద్వారా సెకనుకు 2000 క్యూబిక్ మీటర్ల నీరు ప్రవహిస్తుంది.రక్షణ పరంగాను భారత్‌కు సమస్యలు పొంచి ఉన్నాయి. ఒకవేళ యుద్ధ పరిస్థితులు తలెత్తితే ప్రాజెక్టులో నిలువ చేసిన నీటిని ఒకేసారి విడుదల చేసి చైనా వాటర్ బాంబుగా ఉపయోగించే ప్రమాదం కూడా ఉందని నిపుణులు అంటున్నారు. అంత ఎత్తు నుంచి నీటిని విడుదల చేస్తే, భారత్‌లో ఈశాన్య ప్రాంతం అల్ల కల్లోలం అవుతుంది. అసోం, అరుణాచల్ వంటి రాష్ట్రాలు పూర్తిగా జల సమాధి అయ్యే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ ప్రాజెక్టు నిర్మాణంపై ఆందోళన వ్యక్తం అవుతోంది.ప్రధాన నదుల్లో ఒకటైన బ్రహ్మపుత్ర నదిపై భారీ జల విద్యుత్ డ్యామ్ నిర్మాణంపై జిన్‌పింగ్ చాలా కాలంగా ప్లాన్లు గీస్తున్నారు. భారత్‌కు నష్టమని తెలిసినప్పటికీ సూపర్ డ్యామ్ నిర్మాణానికి తయారయ్యారు. గత కొన్నాళ్లుగా ఈ వ్యవహారంలో స్తబ్దుగాఉన్న చైనా ఇప్పుడు ఆ దిశగా చర్యలు వేగవంతం చేసింది. ఈ మేరకు ఆస్ట్రేలియన్ స్ట్రాటజిక్ పాలసీ ఇన్‌స్టిట్యూట్ ఓ నివేదికను విడుదల చేసింది. చైనా ఎత్తుగడలకు సంబంధించిన కీలక అంశాలను ఈ నివేదికలో పొందుపరిచింది. ఈ నిర్మాణంలో సవాళ్లను కూడా ఇందులో పేర్కొన్నారు.బ్రహ్మపుత్ర నదిపై ఇలాంటి భారీ డ్యామ్ నిర్మాణం భూకంపాలకు గురయ్యే టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దులో ఉందని తెలుస్తోంది. టిబెటన్ పీఠభూమి టెక్టోనిక్ ప్లేట్‌ల పైన దాని స్థానం కారణంగా తరచుగా భూకంప కార్యకలాపాలకు లోనయ్యే అవకాశం ఉంది. కాబట్టి, ఈ డ్యామ్ నిర్మాణంలో భారీ ఇంజనీరింగ్ ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం కనిపిస్తోంది. ఇక, బ్రహ్మపుత్ర టిబెటన్ పీఠభూమి మీదుగా ప్రవహిస్తుంది. భారతదేశంలోకి ప్రవేశించే ముందు 25 వేల 154 అడుగుల అసాధారణ నిలువుగా ప్రపంచంలోని లోతైన లోయలో ప్రవహిస్తుంది.ఇక, 60 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగే ఈ మెగా ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే దిగువ ప్రాంతాలకు నీటికి కొరత ఏర్పడుతుందనే ఆందోళనలు ఉన్నాయి. అంతే కాకుండా వరదలు వంటివి సంభవించినప్పుడు గేట్లు ఎత్తేస్తే దిగువ ప్రాంతాలు కొట్టుకొని పోయే ప్రమాదం కూడా ఉంది. ఇంత ప్రమాదకర పరిస్థితుల్లో కూడా? ఈ ప్రాజెక్టు గురించి ఇప్పటివరకు భారత్‌కి చైనా ఎలాంటి సమాచారం అందించలేదు.ఇక, చైనా అభివృద్ధి పేరుతో చేపట్టిన మొత్తం 60 ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనల్లో ఇది కూడా ఒకటి. ఇక, అరుణాచల్ ప్రదేశ్‌లో సియాంగ్ నదిగా పేర్కొనే బ్రహ్మపుత్రా నదిని సజీవంగా ఉంచాలనే డిమాండ్ అరుణాచల్ ప్రభుత్వం ఎప్పటి నుండో చేస్తోంది.చైనా ఈ నది ప్రవాహాన్ని మళ్లిస్తే, సియాంగ్ సైజు తగ్గిపోతుందనీ.. పెద్ద మొత్తంలో విడుదలయ్యే వరద నీటికి సియాంగ్ లోయ తీవ్రంగా ప్రభావితం కానుందనే ఆందోళనలు పెరుగుతున్నాయి. ఇక, అస్సాం, బంగ్లాదేశ్ కూడా వరదల్లో చిక్కుకునే ప్రమాదం ఉంద గనుక.. ఈ ప్రాంతాల్లో భారీ వరదలు సంభవిస్తాయి. అందుకే, అధిక నీటి విడుదలను అడ్డుకోడానికి భారత్ పెద్ద పెద్ద నిర్మాణాలు కూడా చేయాల్సిన అవసరం వస్తోంది, అలాగే, ఎగువ ప్రాంతంలో ఉన్న చైనా, డ్యామ్ నిర్మాణంలో ఏకపక్షంగా వ్యవహరిస్తోంది కాబట్టి?. అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా దూకుడు అడ్డుకట్ట వేయడానికి భారత్ కూడా సాంకేతిక, వనరుల విషయంలో తన సామర్థ్యాన్ని పెంచుకునే ప్రయత్నాలు చేస్తోంది.

# అవును నాగలి కూడా కవిత్వాయుధమే!

కొమ్మవరపు విల్సన్‌రావు రాసిన 'నాగలి కూడా ఆయుధమే' కవిత్వ సంపుటి కోసం రాసి న ముందుమాటలో ఆచార్య కొలకలూరి ఇనాక్ 'కవి తనను తాను గుర్తెరగడమే కవిత్వం' అంటా రు. తనను తాను ప్రేమించుకోలేని వాడు ఎదుటివాళ్లను ప్రేమించలేడన్నట్టు.. కవి అన్నవాడు ఎల్లప్పుడూ ఉంటూ సామాజిక మార్పులను, స్థితిగతులను పరిశీలిస్తూ, అందులో జరిగే సంఘటనలను తన కవిత్వంలో ప్రతిబింబిస్తూ పాఠకులను ఆలోచింపజేయాలి. అలాంటి కవిత్వం రాయాలంటే సదరు కవి ఎంతో నిబద్ధతకలవాడై ఉండాలి. సరిగ్గా అలాంటి నిబద్ధత కలిగి కవిత్వాన్ని శ్వాసిస్తూ కవిత్వమే జీవితంగా %జశీఎఱఎవత%తో జీవిస్తున్న కొద్దిమంది సహృదయ తెలుగు కవుల్లో విల్సన్‌రావు ఒకరని 'న్యాయనిర్ణేతవూ నీవే' నుంచి 'దేవుడు తప్పిపోయాడు', 'నాగలి కూడా ఆయుధమే' వరకు ఆయన కవిత్వాన్ని పరిశీలిస్తే అర్థమవుతుంది. 'నాగలి కూడా ఆయుధమే' కవితల్లోకి వెళ్తే ఒక్కో కవిత ఒక్కో అనుభూతిని పాఠకుని స్థాయిని బట్టి అందిస్తున్నదని చెప్పవచ్చు. ఈ సంపుటిలో కవితలన్నీ దేనికదే అచ్చుపోసినట్టు, ఎక్కడ కూడా అవసరం లేని పదాలను వాడినట్టు అనిపించదు. చిన్న చిన్న కవితల్లోనూ విశ్వజనీన



విషయాలను అలవోకగా కవిత్వం చేశారు రచయిత విల్సన్. కవిత్వం అంటే ఏమిటి? కవిత్వం ఎలా ఉండాలి? కవిత్వమనే సృజన కళ గురించి ఇతర కవులు తమ కవిత్వాన్ని పదును పెట్టుకోవటానికి అవసరమైన కవితా సామగ్రిని తన కవిత్వం ద్వారా అందిస్తారు. కవుల కవిత్వం కష్టజీవుల చెక్కిళ్లమీంచి జారే కన్నీళ్లను తుడిచి నవ్వుల పరిమళం అద్దుతూ సాంత్వన ఇవ్వాలంటూ.. జీవితం పట్ల భరో సానిచ్చే కవిత్వం ఎలా ఉండాలో డిఫైన్ చేస్తాడు. ఇద్దరు కలిసి కలబోసుకున్న కవి సమయాల్ని ఈ కవితలో ఇలా తలపోస్తాడు. 'ఈ నడిరాతిరి నక్షత్ర జలపాత హోరులో/ నువ్వు నా కళ్లముందు రూపు కడుతున్నట్లు/ నాలో స్వచ్ఛ కన్నీటి చెమ్మకోసం/ నువ్వు ఎదురుచూస్తున్నట్లు కలకంటున్నాను' అం టూ.. తన జీవితానికి ఎంతో భరోసానిచ్చి, అతిసున్నితంగా గుండెతడిని తడిమి ధిక్కార వ్యాకరణమైన సైదూ కవితా జలపాతాల్లో మునిగితేలుతూ తమ స్నేహతత్వాన్ని అజరామరం చేసే కవితనొక్కటి రాస్తానని ఆ జ్ఞాపకాల్ని నెమరేసుకుంటాడు.

ఇంత విలక్షణమైన కవిత్వనాగలితో సాహితీ సేద్యం చేస్తూ కవిత్వప్రియుల హృదయాల్లో నిలిచిపోయే కవిత్వాన్ని రాస్తున్న విల్సన్‌రావు ఇంకా తన కవిత్వ సృజనకు పదును పెడుతూ, అద్భుతమైన కవిత్వ సంపుటాలను వెలువరించాలి.


### 2025: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీలు ఖరారు

# ఆ పార్టీల మధ్యనే పోటీ

**న్యూఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు దాదాపు పూర్తి చేసింది ఉన్నతాధికారులతో ఇప్పటికే సమావేశాలు నిర్వహించిన ఈసీ అధికారులు, జనవరి మొదటి వారంలో షెడ్యూల్ విడుదల చేసేందుకు సమాయత్తమవుతున్నారు. 2025 ఫిబ్రవరి 15తో ప్రస్తుత అసెంబ్లీ ఢిల్లీ 7వ అసెంబ్లీ, గడువు ముగుస్తోంది. ఈలోగా ఎన్నికలు ప్రక్రియను పూర్తిచేయాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల 2020, సమయంలో జనవరి 14న నోటిఫికేషన్ జారీ అవ్వగా, ఫిబ్రవరి 8న పోలింగ్ జరిగింది. ఫిబ్రవరి 11న ఓట్ల లెక్కింపు జరిగింది. ఈసారి కూడా కాస్త అటూ ఇటుగా తేదీలు ఖరారయ్యే అవకాశం కనిపిస్తోంది. ఎన్నికల నిర్వహణలో విద్యాశాఖ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. కాబట్టి ఈ ఏడాది జరగబోయే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సిబి ఎస్ సి, పరీక్షల తేదీలతో ఎన్నికల తేదీలకు ఇబ్బంది కలుగకుండా కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది.

దళిత, మైనారిటీ వర్గాల్లో కోల్పోయిన పట్టును మళ్లీ సాధిస్తూ తమ ఓటు బ్యాంకును మెరుగు పరుచుకుంటున్న కాంగ్రెస్ పార్టీ, ఈ సారి ఎలాగైనా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి తీరాలన్న పట్టుదలతో ఉంది. ఇప్పటికే పొరుగునే ఉన్న హర్యానాలో గెలుపు వాకిట తడబడి ఓడిన కాంగ్రెస్ పార్టీ, ఢిల్లీ విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఆప్ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ సాధించిన 53.57 శాతం ఓట్లు సాధించి 70 అసెంబ్లీ స్థానాల్లో 62 గెలుపొందగా, 38.51 శాతం ఓట్లు సాధించిన బీజేపీ 8 సీట్లలో విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కేవలం 4.26 శాతానికే పరిమితమైంది.

పదేళ్ల పాలనపై సహజంగా ఏర్పడే వ్యతిరేకతకు తోడు ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం, శీష్ మహల్‌గా పేరొందిన విలాస నివాస భవనం సహా 2020 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలను అమలు చేయలేకపోవడం వంటివి



కేజ్రీవాల్‌కు ప్రతికూలాంశాలుగా మారాయి. ఈ ప్రతికూలతలు కేజ్రీవాల్ గతంలో సాధించిన 53 శాతం ఓట్లలో కోత విధిస్తాయని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. అయితే అవి ఎటువైపు మళ్లుతాయి అన్నదే ఇక్కడ అసలు ప్రశ్న. ఒకవేళ నేరుగా బీజేపీకి బదిలీ అయితే ఆ పార్టీ విశేషంగా లాభపడుతుంది. అలాకాకుండా కాంగ్రెస్ వైపు మళ్లినా సరే.. పరోక్షంగా బీజేపీకే వరంగా మారుతుంది. తాజా లోక్‌సభ ఎన్నికల తర్వాత ముస్లిం మైనారిటీలు, దళిత ఓట్లలో మళ్లీ కొంతమేర పట్టు సాధించిన కాంగ్రెస్ పార్టీ, ఈ వర్గాలను కేజ్రీవాల్‌కు దూరం చేసినా సరే. కమలదళానికే ఉపయోగం ఎక్కువ. కాంగ్రెస్ పెంచుకునే ఓట్లశాతం ఆ పార్టీని గెలిపించకపోయినా.. దశాబ్దకాలం తర్వాత ఖాతా తెరిచేందుకు ఉపయోగపడుతుంది. అదే సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీని బలహీనపరిచి, బీజేపీకి పరోక్ష ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది.


మరోవైపు అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పురుడు పోసుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఇతర రాజకీయ పార్టీలకు భిన్నమేమీ కాదని, అనేక రకాల అవినీతి, అక్రమాలకు తెరలేపిందని కమలదళం ప్రజాకోర్టులో బురదజల్లింది. ఇది తనపై సాగుతున్న కక్షసాధింపు రాజకీయమని, ప్రజాకోర్టులోనే తీర్పు అడుగుతానని సీఎం పదవిని వదులుకుని ఎన్నికల ప్రచారం చేపట్టిన కేజ్రీవాల్, కేసులు, అరెస్టు, జైలుపాలవడాన్ని సానుభూతి పవనాలుగా మలచుకునే ప్రయత్నం చేస్తున్నారు. గత ఎన్నికల్లో సాధించిన ఓట్లశాతాన్ని సమీప ప్రత్యర్థి బీజేపీతో పోల్చుకుంటే 15 శాతం తేడా ఉంది. ఇందులో ప్రతికూలతల కారణంగా కొంత మేర ఓట్లు తగ్గినా. ఈ భారీ వ్యత్యాసాన్ని పూడ్చలేవని, సీట్లు కొన్ని తగ్గినా విజయం తమదేనన్న ధీమాలో ఆమ్ ఆద్మీ పార్టీ ఉంది.

# గులాబీని హరీష్ రావే లీడ్ చేస్తారా

**మెదక్ :** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఈ ఏడాది మార్చి నుంచి ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆగస్టు నెలలో తీహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి విడుదలైన తర్వాత కవిత.. ఇంటికే పరిమితమయ్యారు. అయితే కొద్దిరోజులుగా కవిత మళ్లీ రాజకీయం క్షేత్రంలోకి పునరాగమనం చేశారు. జాగృతితో పాటు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.అధికారం కోల్పోయిన తర్వాత చోటు చేసుకుంటున్న పరిణామాలతో బీఆర్ఎస్ సతమతవుతూ వస్తోంది. ఓవైపు కీలక నేతలపై కేసులు తెరపైకి వస్తున్నాయి. తాజాగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఏసీబీ, ఈడీ కేసులు నమోదయ్యాయి. ఫార్ములా ఈరేస్ కేసలో అక్రమాలు చోటు చేసుకున్నాయని? ఇందులో కేటీఆర్ పాత్ర ఉందంటూ ఎఫ్ఐఆర్ రికార్డైంది. ఈ కేసులో దర్యాప్తు సంస్థలు? కేటీఆర్ ను ఏ1గా పేర్కొన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కవిత రీఎంట్రీ? బీఆర్ఎస్ లో కీలకంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఫార్ములా ఈరేస్ కేసులో జనవరి 7వ తేదీన విచారణకు రావాలని కేటీఆర్ కు ఈడీ నోటీసులు జారీ చేసింది. కేటీఆర్ తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ ఎన్ రెడ్డిలను జనవరి 2, 3 తేదీల్లో హాజరుకావాలని సమన్లు జారీ చేసింది. రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఈడీ అధికారులు దర్యాప్తు ప్రారంభించిన సంగతి తెలిసిందేబీఆర్ఎస్ పార్టీని వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో కేటీఆర్ నడిపిస్తున్నారు. అన్ని కార్యక్రమాల్లో ఆయనే కీలకంగా ఉంటూ వస్తున్నారు. ఏడాది కాలంగా రేవంత్ పాలనపై పోరాడుతున్నారు. అయితే ఫార్ములా ఈరేస్ కేసులో కేటీఆర్ ను ఏసీబీ లేదా ఈడీ అరెస్ట్ చేస్తే.. పార్టీని ఎవరు లీడ్ చేస్తారనే చర్చ అప్పుడే మొదలైంది. ఈ క్రమంలోనే ఎమ్మెల్సీ కవిత పేరు తెరపైకి వస్తోంది. పార్టీ పగ్గాలను కవిత చేపడుతారనే టాక్ వినిపిస్తోందిఇక బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ కు పరిమితమయ్యారు. ఏడాది కాలంగా కేటీఆర్, హరీశ్ రావులు పార్టీ కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ ముందుకు తీసుకెళ్తున్నారు. మూసీ సుందరీకరణ, హైడ్రా కూల్చివేతలు, లగచర్ల ఘటన, రైతుబంధు, దళితబంధు వంటి అంశాలపై ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో పోరాడుతూ వచ్చారు. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ రేవంత్ సర్కార్ ను తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలను సంధిస్తున్నారు.ఫార్ములా ఈరేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ వంటి పరిణామాలు చోటు చేసుకుంటే? పార్టీని హరీశ్ రావు లీడ్ చేసే అవకాశం ఉంటుంది. అయితే హరీశ్ రావుకు బాధ్యతలు ఇస్తారా?? లేదా..? అన్న విషయంలో కేసీఆర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ హరీశ్ రావు పార్టీ కార్యక్రమాలను పర్యవేక్షిస్తే? పార్టీపై పూర్తిస్థాయిలో పట్టు సాధించే అవకాశం లేకపోలేదు.ఈ ఏడాది ఆగస్టులో జైలు నుంచి విడుదలైన కవిత చాలా రోజులుగా ఇంటికే పరిమిత మయ్యారు. కానీ కొద్దిరోజులుగా పొలిటికల్ గా మళ్లీ యాక్టివ్ అయ్యారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. రేవంత్ సర్కార్ పై ప్రశ్నలు గుప్పిస్తున్నారు. ఇటీవలే జరిగిన శాసన మండలి సమావేశాల్లో కూడా పార్టీ తరపున కీలకంగా వ్యవహరించారు. ఓ రకంగా పార్టీలో కవిత క్రియాశీలకంగా మారారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.గత నెల రోజులుగా కవిత పలు వేదికలపై కనిపిస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల కోటా ఖరారుపై చర్చించాలని నవంబర్ 23న ప్రత్యేక కమిషన్ ను కోరారు. బీసీ కుల గణనలో తీసుకోవాల్సిన చర్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు దక్కేలా, విద్య, ఉద్యోగాల్లో బీసీల రిజర్వేషన్లు పెంచేలా సిఫార్సులు చేయాలని కవిత విన్నవించారు. రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రంలో బీసీలు బలమైన సామాజికవర్గాలుగా ఉన్నారు. బీసీల సమస్యలపై పోరాటం ద్వారా? ఆయా వర్గాలతో జతకట్టవచ్చనే భావన కవితలో ఉన్నట్లు పలువురు విశ్లేషకులు చెబుతున్నారు. సుమారు 40 ఓబీసీ సంఘాలతో కవిత సమావేశమయ్యారు. ఇందులో ప్రసంగించిన కవిత? బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై తీర్మానం చేసే వరకు స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న ఇందిరాపార్కు వద్ద బీసీ సంఘాల నుంచి మద్దతు కూడగట్టేందుకు సభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్పు విషయంలో కూడా రేవంత్ సర్కార్ పై కవిత విమర్శలు గుప్పించారు. డిసెంబర్ 16వ తేదీన తెలంగాణతల్లి విగ్రహానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరిస్తూ? జగిత్యాల పట్టణంలో విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సం దర్భంగా ఆమె చేసిన ప్రసంగంలో? తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వంతో తనకున్న అనుబంధాన్ని, రాష్ట్ర ఆత్మగౌరవ చిహ్నాల ను పరిరక్షించడంలో తన నిబద్ధతను నొక్కి చెప్పారు.కవిత పునరాగమనంపై పార్టీలోనూ, రాష్ట్ర రాజకీయవర్గాల్లోనూ కీలక చర్చ జరుగుతోంది. పార్టీని బలపేతం చేయటంలో కీలకంగా ఉండటంతో పాటు రాష్ట్రవ్యాప్తంగానూ తన పలుకుబడిని పునరుద్ధరించే యోచనలో కవిత ఉన్నట్లు ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.న్యాయపరమైన చిక్కుల మధ్య కేటీఆర్ రాజకీయ భవిష్యత్తుపై కాస్త అనిశ్చితి నెలకొనే అవకాశం లేకపోలేదు. ఇదే టైంలో పార్టీలో కవిత పాత్ర కీలకంగా మారే అవకాశం ఉంది. కవిత పునరాగమనం? .పార్టీ బలోపేతంతో పాటు పునర్నిర్మాణ ప్రయత్నాలకు తోడ్పా డుటునిస్తుందని ఓ బీఆర్ఎస్ ముఖ్య నేత చెప్పుకొచ్చారుకవిత రాకతో పార్టీకి పెద్దగా ఒరిగేదేమీ ఉండదని టాక్. మద్యం కేసులో ఆమెను అరెస్టు చేసినప్పుడు చెప్పుకోదగ్గ స్పందనలు ఏమీ లేవని గుర్తు చేశారు. సోదరి, సోదరుడిపై అవినీతి ఆరోపణలు ఉధృతం చేయడం ద్వారా బీఆర్ఎస్ పార్టీపై రేవంత్ టీమ్ నిప్పులు చెరగడం ఖాయమని అభిప్రాయపడ్డారు.

# తెలంగాణలో టిడిపి పార్టీ బలోపేతం దిశగా అడుగులు.





**హైదరాబాద్,డిసెంబర్30(సూర్యరేఖ)** తెలంగాణలో తెలుగుదేశం పార్టీని మళ్లీ బలోపేతం చేయాలన్న ఆలోచనలో చంద్రబాబు,లోకేష్ ఉన్నట్లుగా తెలుస్తోంది.దీనికి సంబంధించి ఇటీవల ప్రశాంత్ కిషోర్ తో పాటు,షోటైమ్ రాబిన్ శర్మ కూడా చంద్రబాబు,లోకేష్‌లకు ప్రజెంటేషన్ ఇచ్చారని చెబుతున్నారు.గత కొంత కాలంగా తెలంగాణలోని రాజకీయ పరిస్థితుల్ని అంచనా వేసి.తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని తెలుసుకుని ఈ నివేదికను రెడీ చేసినట్లుగా చెబుతున్నారు. తెలంగాణ బీసీ వర్గాల్లో తెలుగుదేశం పార్టీపై ఇంకా సానుభూతి ఉందని..వారు టీడీపీ చేసిన మేలును మర్చిపోలేదని రిపోర్టు వెల్లడించినట్లుగా తెలుస్తోంది. మహబూబ్ నగర్ నుంచి కార్యాచరణ ప్రారంభించాలని వారు రోడ్ మ్యాప్ కూడా ఇచ్చినట్లుగా చెబుతున్నారు.వచ్చే కొద్ది రోజుల్లో కొంత మంది కీలక నేతల్ని చేర్చుకోవాలని భావిస్తున్నారు.ఈ నివేదికపై చంద్రబాబు,లోకేష్ స్పందన ఎలా ఉందన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. రాష్ట్ర విభజన తర్వాత,అంతకు ముందు టీడీపీపై ఆంధ్ర పార్టీ అనే ముద్ర వేసి ఆ పార్టీలో నేతలు ఉండటం మహాపాపం అన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేశారు.ఈ కారణంగా ఎంతో మంది నేతలు పార్టీని వీడి వేరే పార్టీలో భవిష్యత్ వెదుక్కున్నారు.ఇప్పుడు సెంటిమెంట్ తగ్గిపోయింది. ఆ నేతలంతా టీడీపీపై తమ అభిమానాన్ని దాచుకోవడం లేదు.తెలంగాణ సమాజానికి టీడీపీ చేసిన మేలును ధైర్యంగానే చెబుతున్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ బలహీనపడుతున్న దశలో టీడీపీ బలోపేతమయ్యే ప్రయత్నాలు చేస్తే బాగుంటుందన్న అంచనాలు ఉన్నాయి.ఈ క్రమంలో పీకే,రాబిన్ శర్మ రిపోర్టు హైలెట్ అవుతోంది.మరి చంద్రబాబు,లోకేష్ ఏ నిర్ణయం తీసుకుంటారో అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జనవరిలో బీఆర్ఎస్ చీఫ్ ఎన్నిక..

కేటీఆర్




**హైదరాబాద్,డిసెంబర్ 30 (సూర్యరేఖ)** వచ్చే నూతన సంవత్సరం జనవరిలో భారతీయ రాష్ట్ర సమితి అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం దిశగా అడుగులు వేస్తామని మరోవైపు కొత్త చీఫ్ తిరిగి కేసీఆర్ ని ఎన్నుకుంటారా లేదా కొత్త నాయకుడు వస్తారా అనేది తెలియాల్సి ఉంది.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...ఇది కాంగ్రెస్ దోకా నామ సంవత్సరమని ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ కూడా సక్రమంగా అమలు చేయలేకపోయారని ఆయన విమర్శలు చేశారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కోసం నిలబడుతుందని ఆయన తెలిపారు.పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న రోజులలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా అడుగులు వేస్తామని ఆయన తెలిపారు.

## పేరుకే పెయింటింగ్ చీకటి దందా గంజాయి విక్రయం..




**కూకట్ పల్లి,డిసెంబర్30(సూర్యరేఖ)** వృత్తి పెయింటింగ్ ప్రవృత్తి గంజాయి విక్రయం చేస్తూ చీకటి దందా నడిపిస్తున్న ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన ఎండి ఫిరోజ్ (42)ని దూలపల్లిలోని ప్రశాంత్ నగర్ లో పెట్ బషీరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే ప్రశాంత్ నగర్ లో ఉంటూ పెయింటింగ్ పనులు చేస్తూ డబ్బు కోసం గంజాయి సరఫరా చేయడం ప్రారంభించాడని వివిధ ప్రాంతాల నుంచి గంజాయి తీసుకువచ్చి నగరంలో విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు దూలపల్లిలో అదుపులోకి తీసుకున్నారు.అతడి నుంచి 1.95 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఎండి ఫిరోజ్ ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని పెట్ బషీరాబాద్ పోలీసులు తెలిపారు.

## రాంపూర్ లో పౌర హక్కుల దినోత్సవం..



**నిజాంపేట,డిసెంబర్30(సూర్యరేఖ)**మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సోమవారం ఆర్ ఐ ఇమాద్, ఏఎస్ఐ జయపాల్ రెడ్డి,ల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో కుల వివక్ష లేకుండా చూడాలని,దేవాలయాలలో ప్రవేశం హోటల్ లో రెండు గ్లాసుల పద్ధతి విడనాడాలన్నారు. గ్రామాలలో కుల వివక్ష అంటరానితనం కులం పేరుతో దూషించినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.అనంతరం సైబర్ నేరాలపై ఏఎస్ఐ గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కో-ఆప్షన్ గౌస్, డిపిఎఫ్ నాయకులు దుబాషి సంజీవ్,జెల్లా లక్ష్మణ్ గౌడ్,అంజా గౌడ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.60 లక్షల గోవా మద్యం పట్టివేత






**కారు సీస్,నలుగురు వ్యక్తుల అరెస్ట్..**

**అందోల్,డిసెంబర్30 (సూర్యరేఖ)**నూతన సంవత్సర వేడుకల కోసం కొంతమంది అక్రమార్కులు గోవాకు వెళ్లి కారులో 64 మద్యం బాటిలను తరలిస్తున్న క్రమంలో జహీరాబాద్ డిటిఎఫ్ టీం,ఇతర ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు.పట్టుకున్న మద్యం విలువ రూ.1.60 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.మద్యంతో పాటు ఒక కారును కూడా స్వాధీనం చేసుకున్నారు.మరోచోట 34 బాటిల్ తీసుకొని వస్తున్న వ్యక్తి ఎక్సైజ్ పోలీసులను చూసి మద్యం బాటిలను అక్కడ పడేసి వదిలి పారిపోయారు.ఈ మద్యం బాటల్ని కూడా స్వాధీనం చేసుకున్నామని డిటిఎఫ్ సీఐ దుబ్బాక శంకర్ తెలిపారు.మొత్తంగా 14 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.సీఐ దుబ్బాక శంకర్ తో పాటు హనుమంత్ అనుదీప్ కేసులు నమోదు చేశారు.ఈ మొత్తం బాటిల్లను,నిందితులను ఎక్సైజ్ జహీరా బాద్ సిఐ శ్రీనివాస్ రెడ్డికి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.ఈ కేసులో సిరిసిల్ల జగిత్యాల కోరుట్ల ప్రాంతాలకు చెందినటువంటి కృష్ణ,రామ్,మారుతి అజయ్, లు నిందితులుగా ఉన్నారు.మద్యం బాటిల్ పట్టుకున్నటు వంటి ఎక్సైజ్ టీంలను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ విబి కమలహాసన్ రెడ్డి,మెదక్ డిసి హరికిషన్,ఏసీజీ శ్రీనివాసరెడ్డి,ఎస్.నవీన్,చంద్రలు అభినందించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ప్రతిభ పరీక్ష..



**నిజాంపేట,డిసెంబర్30(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో సోమవారం మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ప్రతిభ పరీక్షలను మండల విద్యాధికారి యాదగిరి చేతుల మీదుగా పోటీలను ప్రారంభించారు.ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేందర్,అలీ, రమేష్,రవీందర్ రెడ్డి,నరేష్,దేవయ్య,శ్రీనివాస్ చారి,తదితరులు పాల్గొన్నారు.


## "కబ్జా కోరలో కంటయ్య కుంట" సూర్యరేఖ దినపత్రిక కథనానికి స్పందించిన అధికారులు..



**నిజాంపేట,డిసెంబర్30** మండల కేంద్రంలోని కంటయ్య కుంట కబ్జాకు గురైందని సూర్యరేఖ దినపత్రికలో కథనం ప్రచురితం కాగా సోమవారం రెవెన్యూ అధికారులు ఆర్ఐ ప్రీతి ఆధ్వర్యంలో కంటయ్య కుంటను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించి కంటయ్య కుంటను పరిశీలించామని త్వరలో కుంటకు సర్వే చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో సర్వేర్ ప్రశాంత్, మహారాజ్,తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో బిజెపి నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రపంచ దేశాల్లో పురోగతి

**బీజేపీ నూతన కమిటీల బూత్ అధ్యక్షులు ఏకగ్రీవం..**



**తూర్కయంజాల్,డిసెంబర్30(సూర్యరేఖ)** మున్సిపాలిటీ పరిధిలోని ఉమార్ ఖాన్ గూడ,సంఘీ నగర్ లో నూతనంగా బీజేపీ పార్టీ బూత్ అధ్యక్షులుగా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు ఎన్నికల పర్యవేక్షకులుగా యంజల్ శ్రీనివాస్ రెడ్డి,కందాల బలదేవ్ రెడ్డి,కరాడి అనిల్ కుమార్ లు ఆధ్వర్యంలో నూతన బీజేపీ పార్టీ బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నారు.208 బూత్ అధ్యక్షులుగా నల్ల బాల్ రెడ్డి,209 బూత్ అధ్యక్షులుగా నల్ల మల్లారెడ్డి,210 భూత్ అధ్యక్షులుగా తూళ్ళ శివగౌడ్,లను ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కరాడి అనిల్ కుమార్ మాట్లాడుతూ. భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచ దేశాల్లో పురోగమనతి సాధిస్తున్న సందర్భంగా కార్యకర్తలు నాయకులు నిబద్ధతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.దేశ అభివృద్ధి చెందాలంటే భావితరాలు భవిష్యత్తు హాయిగా ఉండాలంటే కేవలం భారతీయ జనతా పార్టీ తోనే అభివృద్ధి,ఎలాంటి సంక్షేమైనా సాధ్యమని,దేశ తిరోగతి సాధించాలంటే నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపితోనే సాధ్యమన్నారు. ప్రపంచ దేశాల్లో అత్యధిక సభ్యత్వంలో బీజేపీ పార్టీగా భారతీయ జనతా పార్టీ చరిత్ర పుటల్లో లిఖించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న అధ్యక్షులకు శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారు దానయ్య,తూల శంకరయ్య గౌడ్,బండారు శ్రీశైలం కురుమ,కాలే శ్రీహరి,సుధాకర్ గౌడ్,మేకల తరుణ్ కుమార్, ప్రాణేష్,దత్తు గ్రామ పెద్దలు,సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ జిల్లా కమిటీ ఏర్పాటు..



**నిజాంపేట,డిసెంబర్30(సూర్యరేఖ)** రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రుప్ట్ మెదక్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా వి.వెంకటస్వామి,మల్లయ్య,లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మహిళా కార్యదర్శిగా వందన ఎన్నికయ్యారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి తిరుమల కాంతి కృష్ణ ముఖ్య అతిథిగా హాజయ్యారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రకాంత్ గౌడ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.ఈ సందర్భంగా కాంతి కృష్ణ మాట్లాడుతూ... పండితులకు పదోన్నతులు కల్పించడానికి సంఘం ఎంతో కృషి చేసిందని,రాష్ట్రంలో మిగిలిపోయిన భాషపండితులకు పదోన్నతులు కల్పించాలని కోరారు.నూతన అధ్యక్ష కార్యదర్శులు సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీరుద్దీన్, లింగం,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టమస్ వేడుకలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,డిసెంబర్30(సూర్యరేఖ)** ఉప్పల్ గణేష్ నగర్ లో బీర్షెబా చర్చిలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... క్రిస్టమస్ పండగ అంటే ప్రేమను పంచే పండగ అని అన్నారు.మానవ సంబంధాలు కొరవడుతున్న ప్రేమను,క్షమాపణ అనే గుణంతో తిరిగి భూమిపై పుననారుద్ధరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ ,లింగంపల్లి రామకృష్ణ, మనోహర్,పాస్టర్ వరప్రసాద్, బాబు, దేవదానం, జోసెఫ్,తదితరులు పాల్గొన్నారు

## మద్యం షాపులో దొంగతనానికి వచ్చి ఫుల్లుగా మద్యం తాగి నిద్ర పోయిన దొంగ



**రామాయంపేట డిసెంబర్ 30 (సూర్య రేఖ)** మెదక్ జిల్లా నార్సింగిలోని కనకదుర్గ వైన్స్ లో ఆదివారం రాత్రి వైన్ షాపు మూసేసి యజమాని ఇంటికి వెళ్లారు.అర్ధరాత్రి గుర్తు గుట్టు చప్పుడు కాకుండా వైన్స్ లోపలికి చొరబడ్డాడు.కౌంటర్ లో ఉన్న నగదు,మద్యం బాటిళ్లు ఓ సంచిలో మూట మూట కట్టుకున్నారు.దొంగతనం తర్వాత వెళ్ళేటప్పుడు పీకుల దాకా మద్యం తాగారు. దీంతో మత్తులోనే పడుకున్నాడు. సోమవారం యధావిధిగా షాపు యజమాని తెరిచి చూడగా వైన్ షాపులో దొంగ నిద్రపోయి ఉన్నాడు.తన పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

# చిల్కానగర్ డివిజన్ పద్మశాలి సంఘం వైకుంఠధామా స్థల సేకరణకు కృషి చేస్తా..

**కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్**

**ఉప్పల్, డిసెంబర్ 30(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లోని భక్త మార్కండేయ పద్మశాలి సంఘానికి వైకుంఠ ధామం కొరకు స్థల సేకరణకు సహకరించాలని పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు సకినాల ప్రసాద్,బెజగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కి వినతిపత్రం అందజేశారు.అనంతరం పద్మశాలి సంఘం సభ్యులు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ తో మాట్లాడుతూ...చిల్కానగర్ డివిజన్ లో కార్పొరేటర్ ఆధ్వర్యంలో అన్ని కులాల వైకుంఠ ధామాలకు నిధులు కేటాయిస్తూ మౌలిక సదుపాయాలు, అభివృద్ధిలో తనదైన మార్కు వేసుకున్నారని ప్రశంసించారు. పద్మశాలి సంఘానికి సంబంధించిన 674 కుటుంబాలకి వైకుంఠధామం లేదని,వైకుంఠ దామం కొరకు స్థల సేకరణ విషయంలో వారి పూర్తి మద్దతు పద్మశాలి సంఘానికి ఉండాలని కోరారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ... చిల్కానగర్ డివిజన్ ప్రజల ఆశీస్సులతో డివిజన్ కార్పొరేటర్ గా అవకాశం కల్పించిన ప్రతి ఒక్క కుల సంఘానికి వైకుంఠధామాల కొరకు ఎన్నికలలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానన్నారు.నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని తెలిపారు. డివిజన్లోని భక్త మార్కండేయ పద్మశాలి సంఘం కొరకు వైకుంఠధామం స్థల సేకరణ విషయంలో



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి వీలైనంత త్వరలో వైకుంఠధామానికి ప్రభుత్వ స్థల కేటాయింపు విషయంలో తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోకుండా జగన్,బింగి శ్రీనివాస్, చిల్కానగర్ డివిజన్ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు నాగార్జున,దాసరి శ్రీనివాస్, దేవసాని బాల చందర్, సామల నాగరాజు,నర్సింగ్ రావు, అంజయ్య, రమేష్, పాముల ఆంజనేయులు, చందు, కృష్ణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, పాముల బాలకృష్ణ, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో జనసేన నూతన కమిటీలు..

**గాంధీ నాయక్**



**కామారెడ్డి,డిసెంబర్ 30(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో జనసేన పార్టీ నూతన కమిటీలను త్వరలో ప్రకటిస్తామ ని తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గాంధీ నాయక్ తెలిపారు జనసేన అధినేత ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు గాంధీ నాయక్ తెలిపారు. రానున్న స్థానిక సంస్థ గత ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## జర్నలిస్ట్ పవన్ భారతికి షెకావతి గౌరవ అవార్డు..

**తనపై మరింత బాధ్యతను పెంచిన అవార్డు..**

**అవార్డు గ్రహీత పవన్ భారతి**



**రాజేంద్రనగర్,డిసెంబర్30** సామాజిక సేవలో విశేష కృషి చేసిన జర్నలిస్ట్ పవన్ భారతికి శకావటి గౌరవ్ అవార్డు దక్కనుందని టిసి ప్రకాష్ స్మారక పురస్కార సమన్వయకర్త రామానంద శర్మ వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 2 వ తేదీన రాజస్థాన్లోని సిమ్లాలో టిసి ప్రకాష్ స్మారక పురస్కార ప్రధానోత్సవం జరగనుంద ని అన్నారు.ఈ మేరకు రాజస్థాన్లోని నాల్వార్ నుంచి వలస వచ్చిన రాజేంద్రనగర్ కు చెందిన హిందీ భాష స్వాతంత్ర జర్నలిస్టు పవన్ భారతికి జర్నలిజం, సామాజిక రంగంలో చేసిన సేవలకు గాను శకావటి గౌరవ్ అవార్డు లభించిందని తెలిపారు.ఈ మేరకు రాజస్థాన్ లో జరిగే టిసి ప్రకాష్ 92వ జయంతిని పురస్కరించుకొని అవార్డును అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ మేరకు రాజేంద్రనగర్ జర్నలిస్టులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జర్నలిస్ట్ పవన్ భారతి మాట్లాడుతూ..తనకు అవార్డు రావడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, సామాజిక, జర్నలిస్టు రంగాల్లో ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని వెల్లడించారు.

## కామారెడ్డి జిల్లాలో అక్రమంగా గోవుల రవాణా

**కామారెడ్డి,డిసెంబర్30(సూర్యరేఖ)** గోవులను అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాన్ని సినిమా తరహాలో చేజింగ్ చేసి పోలీసులు టోల్ ప్లాజా సిబ్బంది, యువకులు పట్టుకున్నారు.కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండల కేంద్రంలో ఈ సంఘటన చోటుచేసుకుంది.కామారెడ్డి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం వ్యాన్ లో దొంగతనంగా గోవులను రవాణా చేస్తున్నారు.టోల్ ప్లాజా వద్ద చెకింగ్ చేస్తుండగా భిక్కనూరు పోలీసులకు అనుమానం వచ్చి ఆ డీసీఎం వ్యానును ఆపే ప్రయత్నం చేయగా తప్పించుకొని వెళ్ళిపోయింది.అంతేకాకుండా వాహనాన్ని టోల్ ప్లాజా వద్ద కూడా ఆపకుండా భారీ గేట్లను ఢీకొడుతూ వాహనంతో పరారయ్యారు.వ్యాన్ లో రెండు సైడ్ల బియ్యం సంచులు మాదిరిగా సంచులను పేర్చి వాటి మధ్యలో పెద్ద ఎత్తున గోవులను అక్రమంగా రవాణా చేస్తున్నారు.దీంతో పోలీసులు అలర్ట్ అయి వెంటనే ఆ వాహనాన్ని సినిమా తరహాలో చేజింగ్ చేసి పట్టుకునేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. టోల్ ప్లాజా సిబ్బందితోపాటు బస్వాపూర్ గ్రామానికి చెందిన యువకులు భారీ సంఖ్యలో రోడ్డుపై చేరుకొని ఆ వాహనాన్ని ఆపేందుకు విఫల యత్నం చేశారు. చివరకు మెదక్ జిల్లా నార్సింగ్ వద్ద వాహనాన్ని పక్కన నిలిపివేసి



అందులోని డ్రైవర్లు క్లీనర్లు పరారయ్యారు ఈ విషయం తెలుసుకున్న రామాయంపేట బిక్కనూరు బస్వాపూర్ మండలాల విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ తదితర హిందూ సంఘాల ప్రజా ప్రతినిధులు యువకులు,పెద్ద ఎత్తున ఘటన స్థలానికి చేరుకొని గోవులను అక్రమంగా రవాణా చేస్తున్న వారిని బహిరంగంగా ఉరితీయాలని రామాయంపేట పట్టణానికి చెందిన కన్నపురం కృష్ణగౌడ్ డిమాండ్ చేశారు.


## ఇందిరానగర్ కు బస్సు సదుపాయాలను మరింత మెరుగుపరచాలి

**పిల్లర్ 258 వద్ద బస్టాప్ ను ఏర్పాటు చేయాలని**

**డిపో మేనేజర్ కు వినతి..**

**సులేమాన్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జహీరుద్దీన్**

**రాజేంద్రనగర్,డిసెంబర్30** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీకి సరైన బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సులేమాన్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహమ్మద్ జహీరుద్దీన్ అన్నారు.బస్సు సౌకర్యాన్ని మరింత మెరుగుపరచాలని సోమవారం రాజేంద్రనగర్ డిపో మేనేజర్ ను కలసి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం జహీరుద్దీన్ మాట్లాడుతూ..ప్రజలు నగరానికి వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని వివరించారు.ప్రధానంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,వృద్ధులు బస్సులు ఎక్కాలంటే చాలా దూరం నడవవలసి వస్తుందని అన్నారు.ఈ మేరకు స్థానికంగా 258 పిల్లర్ వద్ద బస్టాప్ ను ఏర్పాటు చేయాలని అన్నారు.తద్వారా



స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందించిన వారవుతారని వివరించారు.ఈ మేరకు డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్, దౌలత్, సలీం, మహమ్మద్ ఆజాం,మహమ్మద్ ఇబ్రహీం,రవి,దాస్,ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్?లో దారుణం..రూ.500 కోసం కూలీని హత్య చేసిన గుత్తేదారు..

**కూలి డబ్బుల విషయంలో జరిగిన గొడవలో యువకుడిపై దాడి..**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 30** మనషుల్లో మానవత్వం మంటగలుస్తోంది..రూ.500 కోసం ఓ కూలిని గుత్తేదారు హతమార్చాడు.మాట మాట పెరిగి హత్య దాకా వెళ్లింది.ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్వేల్ లో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే..బుద్వేల్ ప్రాంతానికి చెందిన సాయికుమార్,శ్రీనివాస్ వద్ద పనిచేస్తున్నాడు. రూ. 500 శ్రీనివాస్ సాయికుమార్ కి చెల్లించాల్సి ఉండటంతో ఆదివారం అర్ధరాత్రి ఇదే విషయంపై శ్రీనివాస్‌ను గొడవకు దిగాడు.సాయి,గుత్తేదార్ శ్రీనివాస్ ఇద్దరు మద్యం సేవించారు.మద్యం సేవించిన అనంతరం ఇద్దరి మధ్య గొడవ చెలరేగడంతో తాను చేసిన కూలీ డబ్బులు రూ.500 తనకు ఇవ్వాలని దినసరి గుత్తేదారు శ్రీనివాసును కోరాడు.ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది.ఈ గొడవ కాస్తా పెద్దది కావడంతో..మద్యం మత్తులో ఉన్న శ్రీనివాస్ పక్కనే ఉన్న డ్రైనేజీ మూత తీసుకొని సాయి తలపై దారుణంగా కొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. అది గమనించిన





స్థానికులు వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో దినసరి కూలి సాయి (35)మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి గుత్తేదారు శ్రీనివాస్ ను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి మహిళా దుర్గాదేవి శక్తి స్వరూపం..

**రుద్రమదేవి ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి..**

**బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ నిజాంపేట మాజీ జెడ్పీటీసీ పంజ విజయ్ కుమార్**




**నిజాంపేట,డిసెంబర్30(సూర్యరేఖ)** ప్రతి మహిళా దుర్గాదేవి శక్తి స్వరూపమని రుద్రమదేవి ధైర్యాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్,నిజాంపేట మాజీ జెడ్పీటీసీ పంజ విజయ్ కుమార్ అన్నారు.మెదక్ పట్టణంలోని జీకేఆర్ గార్డెన్ లో విశ్వహిందూ పరిషత్ మెదక్ విభాగ్ ఆధ్వర్యంలో సోమవారం దుర్గవహిని-మాతృశక్తి మాతృ వందన యాత్ర కార్యక్రమానికి పంజ విజయ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహిళా లేని ప్రపంచం శూన్యమని, మహిళా శక్తికి వెలకట్టలేమన్నారు.ప్రతి ఇంట్లో తమ ఆడ బిడ్డలకు ఝాన్సీలక్ష్మీభాయ్,రుద్రమదేవిలాగా పెంచాలని సూచించారు. అంతకు ముందు మెదక్ పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ..



**రామాయంపేట,డిసెంబర్30(సూర్యరేఖ)** మున్నూరు కాపు సంఘం మెదక్ జిల్లా 2025-26 కు సంబంధించిన క్యాలెండర్ ను సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దేమె యాదగిరి,జిల్లా అధ్యక్షులు బట్టి ఉదయ్ లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మున్నూరు కాపులు వ్యవసాయం పైన ఆధారపడి ఉన్నందున వారికి ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు ఉంటాయని, రాజకీయ పదవులలో ఐక్యంగా ఉండి సాధించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు అల్లాడి నారాయణ, బీర రామచంద్రం,కర్ల వెంకటి,బాజ రామరాజు,నక్క సిద్ధ రాములు,నక్క శ్రీనివాస్,వీర ఆంజనేయులు,లాల నాగరాజు,బీర రాము,బోనగిరి శేఖర్,మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు ఇప్పుడు గుర్తుకొచ్చారా కవితమ్మ..

**కేఏ పాల్**



**కామారెడ్డి,డిసెంబర్30(సూర్యరేఖ)** భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు బీసీలు ఇప్పుడు గుర్తుకొచ్చారా అని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన సర్పంచుల సమావేశంలో ఆయన మాట్లాడిన ఆయన భారత రాష్ట్ర సమితి నాయకులపై సంచలన వ్యాఖ్యలు చేశారు.కవిత బిసి నినాదం తీసుకోవడం విడ్డూరంగా ఉందని,స్థానిక సంస్థల ఎన్నికలు అనగానే ఆమెకు బీసీలు గుర్తుకు వచ్చారని ఆమె అన్నారు.మీ నాన్న అన్న మీ కుటుంబం బీసీలు కాదని,మీరు వెలమ దొరలని కేఏ పాల్ గుర్తు చేశారు.భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ పాలనలో 7 లక్షల కోట్ల అప్పు చేశారని, బంగారు తెలంగాణను తీసుకొని అక్రమ,అవినీతి రాష్ట్రంగా మార్చారని ఆరోపణలు చేశారు.భారత రాష్ట్ర సమితి పాలనలో మొత్తం ఎనిమిది లక్షల కోట్లు మాయం అయ్యాయని,అవి ఏమయ్యాయో చెప్పాలని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు.రాష్ట్రాన్ని ముంచేసి ఇప్పుడు బిసి నినాదం ఎత్తుకొని సర్పంచ్ల ఎన్నికలకు వెళ్తున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలు బయటకి రావాలని ఈ రాజకీయ నుంచి బయట పడాలని పిలుపునిచ్చారు. అంతేగాక స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీని ఆశీర్వదించాలని కేఏ పాల్ కోరారు.

## కామారెడ్డి అదనపు ఎస్పీగా చైతన్య రెడ్డి



**కామారెడ్డి,డిసెంబర్ 30(సూర్యరేఖ)** కామారెడ్డి అదనపు ఎస్పీగా చైతన్య రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సిఎస్ శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.కామారెడ్డి అదనపు ఎస్పీగా త్వరలో బాధ్యతలు చైతన్య రెడ్డి స్వీకరిస్తారు.

# నూతన సంవత్సర సంబరాలు సమస్యలు తెచ్చే విధంగా ఉండకూడదు

**సర్కిల్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు..**
**మైనర్లకు బైకులు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తాం..**
**డీజేలకు అనుమతి లేదు..**
**సంతోషంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి..**
**రామయంపేట సీఐ వెంకటరాజా గౌడ్..**




**రామాయంపేట,డిసెంబర్30(సూర్య రేఖ)** నూతన సంవత్సర సంబరాలు సమస్యలు తెచ్చే విధంగా ఉండకూడదని, రామాయంపేట సీఐ వెంకటరాజాగౌడ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.నూతన సంవత్సరాన్ని కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా అందరూ జరుపుకోవాలని అధిక మద్యం సేవించి వాహనాలపై ప్రయాణం చేసి రోడ్డు ప్రమాదాల బారిన పడరాదంటూ సూచించారు.రాత్రి 10 గంటల నుండి విస్తృత తనిఖీలు ఉంటాయని,ప్రతి ఒక్కరూ మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తప్పవని త్రిబుల్ రైడింగ్ సైతం కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.యువత తాత్కాలిక ఫీలింగ్ కోసం తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, నూతన సంవత్సరాన్ని సంతోషంగా కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలంటూ ఆయన కోరారు.మంగళవారం రామాయంపేట సర్కిల్ పరిధిలో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు మధ్యాహ్నం నుంచి నిర్వహించబడతాయని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకే అంటూ వార్నింగ్ ఇచ్చారు.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయినా సరే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ అధికారుల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని ఆదేశిస్తూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డీజేలు అధిక శబ్దం వచ్చే బాక్సులు ఏర్పాటు చేస్తే ఊపేక్షించేది లేదని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యంగా మైనర్లకు బైకు ఇస్తే ఇచ్చిన వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.రాత్రి వేళల్లో వీధి దీపాలు పగలగొట్టిన ఇతర ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే విధంగా ప్రయత్నించిన కఠిన చర్యలు ఉంటాయని సిఐ వెంకటరాజా గౌడ్ తెలిపారు.

## నేడు విద్యుత్తు లేని ప్రాంతాలు..



**బండ్లగూడ,డిసెంబర్ 30** కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో మంగళవారం మరమ్మ త్తుల నిమిత్తం పెద్ద సరఫరాల అంతరాయం ఉంటుంద ని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ తెలిపారు. ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 2 వరకు రాక్ చర్చ్ ఫీడర్ పరిధిలో శ్రీ సాయికాలనీ, ప్రభుత్వ పాఠశా ల, రాఘవేంద్రకాలనీ,ఫైన్ ఆర్ట్స్ కాలనీ, ఎన్ఆర్ఐ టౌన్షిప్,రాధా రియల్టీ, వివేకానందకాలనీ, యాదాద్రి కాలనీ,ఓమ్ నగర్ కాలనీ,1ఎన్క్లావ్,1సిఎల్ విల్లాస్, పూజ విల్లాస్,రాక్ చర్చ్,కృతి విల్లాలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## అప్పాజీపల్లిలో విద్యుత్ స్తంభానికి కారు ఢీ ఒకరి మృతి



**కొల్చారం,డిసెంబర్30(సూర్య రేఖ)**మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారిపై అప్పాజీపల్లి శివారులో విద్యుత్ స్తంభానికి వేగంగా వస్తున్న కారు ఢీ కొట్టిన సంఘటన లో ఒక యువతి మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. హైదరాబాద్ షేక్ పేటకు చెందిన చంద్రకాంత్ తన భార్య నవ్య (28),కూతుళ్లు సహస్ర, తన్వి శ్రీతో కలిసి హైదరాబాద్ నుంచి మారుతీ ఎర్టిగా కారులో ఏడు పాయల వనదుర్గ భవానీ దర్శనం కోసం వస్తుండగా కారు అదుపుతప్పి జాతీయ రహదారి ప్రక్కనున్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. నవ్య, చంద్రకాంత్ సహస్ర,తన్వి శ్రీ లకు తీవ్ర గాయాల ఓయ్యాయి.వీరిని 108 సాయంతో మెదక్ జిల్లా ఆసుపత్రికి అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో నవ్య(28) మృతి చెందినట్లు కొల్చారం పోలీసులు వెల్లడించారు.

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మనవడు చెస్ ఛాంపియన్

**హైదరాబాద్ :** మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి మనవడు పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఇంటర్నేషనల్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ లో అండర్-11 పురుషుల విభాగంలో ఛాంపియన్ గా నిలిచాడు. జూబ్లీహిల్స్ లోని ఏకాగ్ర చెస్ అకాడమిలో నిర్వహించిన సమావేశంలో ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ కు సంబందించిన వివరాలను అకాడమి సీఈఓ సందీప్ నాయుడు వెల్లడించారు. కాన్పూర్లో గతవారం క్రిష్ణ గోపాల్ కపూర్ మెమోరియల్ ఇంటర్నేషనల్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ ను ఐదు రోజుల పాటు నిర్వహించారు. టోర్నమెంట్లో అకాడమికి చెందిన పట్లోళ్ల ఇంద్రారెడ్డి, భరత్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారని, అండర్-11 పురుషుల విభాగంలో పట్లోళ్ల ఇంద్రారెడ్డి ఛాంపియన్ గా నిలిచాడని, ఓపెన్ కేటగిరీలో అన్ని గేమ్స్ విజేతగా

## ప్రజావాణిలో మహిళపై తహశీల్దార్ కు ఫిర్యాదు

**బూతులు తిడుతూ భౌతిక దాడులు చేస్తుందంటూ ఆరోపణ**



**రామాయంపేట,డిసెంబర్30(సూర్య రేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో ఉన్న కేసీఆర్ కాలనీలో ఓ మహిళ తమను బూతులు తిడుతూ భౌతిక దాడులకు పాల్పడుతుందని కేసీఆర్ కాలనీవాసులు ప్రజా వాణి కార్యక్రమంలో మండల తహశీల్దార్ రజనీకుమారికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కేసీఆర్ కాలనీవాసులు మాట్లాడుతూ. కేసీఆర్ కాలనీలోని 15వ బ్లాక్ లో నివాసం ఉంటున్న మెక్కొండ రంగమణి,ఆమె కూతురు సోనీ గత సంవత్సరం నుండి బూతు మాటలు తిడుతూ భౌతిక దాడులు చేస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు.ఈ నెల 26వ తేదీన సుమారు 7 గంటల నుండి 8 గంటల మధ్యలో సాయంత్రం కాలనీలో బూతు మాటలు తిడుతూ వస్తువులను ధ్వంసం చేశారని వారు పేర్కొన్నారు.అదే కాకుండా దాడి చేసి విపరీతంగా తమను కొట్టి గాయపరిచిందని తెలిపారు. కాలనీకి చెందిన బాధితులు కడాలి సుభాషిని,గొడ్డండ్ల సురేష్,పోచమ్మల లలిత, మానెమ్మ,సావిత్రిలపై దాడి చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంలో తమపై దాడి చేసిన వారిపై పోలీసుస్టేషన్ లో కూడా ఫిర్యాదు చేసినట్లు వారు వెల్లడించారు. మమ్మల్ని బూతులు తిడుతూ అసభ్యకరంగా దూషించిన వారిపై మండల తహశీల్దార్ చట్టపరమైన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

## కానిస్టేబుల్‌కు గుండెపోటు...

**హైదరాబాద్ :** గత కొంత కాలంగా తెలంగాణ పోలీస్ శాఖలో సిబ్బంది వరుస ఆత్మహత్యలతో మృతి చెందుతున్న సంగతి తెలిసిందే. ఉమ్మడి మెదక్ జిల్లాలో రెండు వేర్వేరు ఘటనల్లో ఆదివారం ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్లు ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. విషం తాగి ఒకరు, ఉరేసుకుని మరొకరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. అప్పుల బాధ తాళలేక కుటుంబంతో కలిసి ఏఆర్ కానిస్టేబుల్ బాలకృష్ణ ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబానికి విషం ఇచ్చి, తాను మాత్రం ఉరి వేసుకున్నాడు. దీంతో బాలకృష్ణ మృతి చెందాడు.. ఆయన కుటుంబం ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతుంది. ఇక కొల్చారం పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కాటూరి సాయికుమార్ (55) స్టేషన్ ఆవరణలోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ రెండు ఘటనలు మరువక ముందే తాజాగా మరో సంఘటన చోటు చేసుకుంది. యూసుఫ్‌గూడ ఫస్ట్ బెటాలియన్ కానిస్టేబుల్ దోసపాటి బాలరాజు (45) గుండెపోటుతో మృతి చెందారు. 2012 బ్యాచ్‌కు చెందిన బాలరాజు బెటాలియన్‌లోని ఆర్మ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అథారిటీ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో తన స్వస్థలమైన భువనగిరికి సెలవుపై వెళ్లాడు. అక్కడే ఇంటి వద్ద గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు స్థానిక దవాఖానకు తరలించి, ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నగరంలోని దవాఖానకు తరలిస్తుండగా దారి మధ్యలోనే మృతి చెందారు. ఈ మేరకు బెటాలియన్ అధికారులు తెలిపారు. బాలరాజు మృతితో బెటాలియన్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.3 రోజుల కిందట కామారెడ్డి జిల్లాకు చెందిన ఎస్సై సాయికుమార్ కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలా రాష్ట్రంలో పోలీస్ శాఖలోని పలువురు అధికారులు ఒకరి తర్వాత ఒకరుగా ఆత్మహత్యలు చేసుకోవడం చర్చనీయాంశమవుతోంది.

## జనవరి 3 నుంచి ఫిబ్రవరి 15 వరకూ జరగనున్న నుమాయిష్

**హైదరాబాద్ :** ఏటా కన్నులపండుగగా సాగే 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన నుమాయిష్ జనవరి 3 నుంచి ఫిబ్రవరి 15 వరకూ జరగనున్నది.ఇందుకు గాను ఏర్పాట్లు పూర్తి చేసింది తెలంగాణ ప్రభుత్వం. దేశంలోనే అతిపెద్దదైన ఈ ఎగ్జిబిషన్ ప్రతి సంవత్సరం జనవరి 1న నాంపల్లి గ్రౌండ్‌లో వేడుకగా నిర్వహిస్తారు. కానీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా వారం రోజులు సంతాపదినాలుగా ప్రకటించడంతో ఈసారి జనవరి 3కి వాయిదా పడింది. జనవరి 3 నుంచి ఫిబ్రవరి 15 వరకూ జరగనున్న నుమాయిష్ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్‌లు హాజరుకానున్నట్లు సమాచారం.

## అవసరం లేని వైద్యంతో ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారు

**- డాక్టర్ పీసీ గుప్తా, వాస్కులర్ సొసైటీ వరల్డ్ ప్రెసిడెంట్**

**హైదరాబాద్ :** వ్యాధుల పట్ల సరైన అవగాహన లేని చాలామంది యూట్యూబ్ లో వీడియోలు చూసి తమకు లేని వ్యాధిని ఉందని నిర్ధారించుకొని అక్కరలేని వైద్యాలు చేయించుకొని ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారని వాస్కులర్ సొసైటీ వరల్డ్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సి గుప్తా అన్నారు. కొండాపూర్ లో జపాన్ ఇకిగాయ్ సిద్ధాంతాలతో ఏర్పాటుచేసిన డయాబెటిక్ ఫుట్, వాస్కులర్ క్లినిక్ ను ఆయన అసోసియేషన్ ఆఫ్ ప్లాస్టిక్ సర్జన్ ఆఫ్ ఇండియా జాతీయ మాజీ అధ్యక్షుడు డాక్టర్ నితిన్ మోకల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పిసి గుప్తా మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్న అనేక వీడియోలు చూస్తూ చాలామంది మోసపోతున్నారని వాస్తవాలు ధ్రువీకరించుకాకుండా అక్కరలేని వైద్యాలకు వెళ్తున్నారని ఇది మంచి పరిణామం కాదని అన్నారు. డాక్టర్ నితిన్ మోకల్ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం డయాబెటిక్ హబ్ గా మారుతుండడం ఆందోళనకరంగా ఉందని, రోజురోజుకు అన్ని వయసుల్లో డయాబెటిక్ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారని ఇది ఆందోళన కలిగించే అంశం అని అన్నారు. ఆహారపు అలవాట్లను మార్చుకోవడంతోపాటు శారీరక వ్యాయామాలు చేయడం వల్ల డయాబెటిక్ నుంచి కాపాడుకోవచ్చునని అన్నారు. ఇకిగాయ్ వైద్యులు విశ్వనాథ్ ఆత్రేయపురపు, మణి కాంత్ కారుమూరి మాట్లాడుతూ జపాన్ లో ఎక్కువగా విశ్వసించే ఇకిగాయ్ సిద్ధాంతాలతో తమ వైద్య చికిత్సలు ఉంటాయని అన్నారు.

## సగర సంఘం బేడ1 నూతన కార్యవర్గం ఎన్నిక





**రామాయంపేట,డిసెంబర్30(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణంలో సగర సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు.పట్టణంలోని శ్రీ చిత్తారమ్మ సగర సంగం బేడ 1 నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా మర్కు భూపాల్ సగర,ఉపాధ్యక్షులు దేశాయిపేట నగేష్ సగర,కోశాధికారి మర్కు సత్యం సగర,ప్రధాన కార్యదర్శి రామారాపు ముత్యాల్ సగర,సంయుక్త కార్యదర్శి మేక్కొండ ఏసుపాల్ సగర,శ్రీ చిత్తారమ్మ దేవాలయంలో నూతన కార్యవర్గంగా వీరిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ..తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు.జనవరిలో శ్రీ చిత్తారమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు సాయ శక్తులా కృషి చేస్తామని అన్నారు.

## రాంపూర్ అన్నపూర్ణ రైస్ మిల్లులో దొంగల బీభత్సం



**కొల్చారం,డిసెంబర్30(సూర్య రేఖ)** రైస్ మిల్ తాళాలు పగులగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన కొల్చారం పోలీసు పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.కొల్చారం మండలంలోని రాంపూర్ శివారులో మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న అన్నపూర్ణ రైస్ మిల్ తాళాలు పగులగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు.రైస్ మిల్ గేటు తాళాలు ఆఫీస్ రూమ్ తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు బీరువా తాళాలు ధ్వంసం చేసి అందులో ఉన్న రూ.50 వేల రూపాయలు నగదును దోచుకెళ్ళారు.ఉదయం గ్రామస్తులు మిల్లు యజమాని ఉప్పల మల్లేశంకు సమాచారం ఇవ్వడంతో వచ్చి చూసేసరికి మిల్లు తాళాలు పగల కొట్టబడి ఉన్నాయి.వెంటనే కొల్చారం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి కొల్చారం ఎస్సై ముహమ్మద్ గౌస్,క్లూస్ టీం చేరుకొని దొంగతనానికి సంబంధించిన ఆధారాలను సేకరించారు.మిల్లు యజమాని మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు.

**పోలీస్ పెట్రోలింగ్ చేయకపోవడం వల్లే దొంగతనాలు..**

గత కొన్ని రోజులుగా కొల్చారం పోలీసులు మండలంలోని ఏ గ్రామంలో కూడా పెట్రోలింగ్ చేయడం లేదని,దీంతో గ్రామాలలో దొంగతనాలు జరుగుతున్నాయని రాంపూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా ఉన్నతాధికారులు పోలీసు పెట్రోలింగ్ ప్రతిరోజు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించడం కోసమే పద్య పఠన పోటీలు....

**- మాధవానంద సరస్వతి స్వామి.....**
**- మండల స్థాయిలో అన్ని పాఠశాలల్లో పద్య పఠనం, ఆధ్యాత్మిక అంశాలపై పరీక్ష....**
**- విజేతలకు ప్రశంసా పత్రాల పంపిణీ.....**



**కొల్చారం,డిసెంబర్30(సూర్య రేఖ)** విద్యార్థుల్లో పఠనాసక్తి రోజురోజుకు తగ్గిపోతుందని రంగంపేట మదనానంద సరస్వతి ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి అన్నారు.విద్యార్థులలో పఠనాసక్తి పెంపొందించడం కోసం మండల స్థాయిలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పద్య పఠనం భాగవత,రామాయణ ఇతిహాసాలకు సంబంధించి న అంశాలపై పరీక్ష పోటీలు నిర్వహించినట్లు మాధవానంద స్వామి తెలిపారు.ఇలాంటి పరీక్షల వల్ల విద్యార్థుల్లో పఠణ శక్తి పెంపొందడంతోపాటు హిందూ, సంస్కృతి, సాంప్రదాయాలు పురాణ ఇతిహాసాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వాహణ వల్ల భవిష్యత్తు తరాలకు మన సంస్కృతి, సాంప్రదాయాలు చెప్పిన వారమవుతామన్నారు.అందుకోసమే మండల స్థాయిలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పద్య పఠనము,రామాయణ,భాగవత ఇతిహాసాలపై స్వల్ప రూప ప్రశ్నలతో పరీక్ష పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు ఇకముందు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.మండల స్థాయిలో ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు పొందిన విజేతలకు పాఠశాల స్థాయిలో ప్రథమ,ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మాధవానంద స్వామి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్ర మంలో నాచారం పీఠాధిపతి మధుసూదనానంద సరస్వతి స్వామి,ప్రముఖ సంస్కృత పండితుడు దోర్బల ప్రభాకర్ శర్మ,కొల్చారం ఎంఈఓ సత్యనారాయణరావు, విశ్రాంత ఉపాధ్యాయులు ప్రభులింగం తదితరులు పాల్గొన్నారు.

## ఇది పిచ్చి ఆకు అనుకుంటే మీరు తింగరోళ్లే..

# లివర్ కడిగినట్లే క్లీన్



ఈ రోజు మంచి ఔషధ గుణాలు ఓ మొక్క గురించి తెలుసుకుందాం. గలిజేరు పల్లెటూర్లలో ఉండేవారికి తెలుసు. పట్నాల్లో పెరిగినవారికి మాత్రం దీని గురించి అవగాహన ఉండదు. గలిజేరు పొలం గట్ల వెంబటి.. రోడ్ల పక్కన తీగలా పాకుతుంది. రెయినీ సీజన్‌లో మంచి ఇళ్ల మధ్య కూడా పెరుగుతుంది. గ్రామల్లో దీన్ని ఆకుకూర మాదిరిగా వండుకుని తింటారు. ఇందులో కూడా ఎర్ర గలిజేరు, తెల్ల గలిజేరు.. రెండు రకాలున్నాయి. ఆయుర్వేదం, ఇంటి వైద్యంలో ఈ మొక్కను విరివిగా ఉపయోగిస్తారు. ఈ ఆకుకూర తినడం ఏమేం ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.. కిడ్నీ సమస్యలు ఖతం : ప్రస్తుతం కిడ్నీ సమస్యలతో చాలామంది సతమతం అవుతున్నారు. అలాంటివారు దీన్ని డైట్‌లో యాడ్ చేసుకుంటే సూపర్ బెనిఫిట్స్ ఉంటాయి. ఈ ఆకు కిడ్నీలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. కిడ్నీల పనితీరు కూడా మెరుగ్గా ఉండేలా చూస్తుంది. గలిజేరులో ఉండే యాంటీఆక్సిడెంట్లు పుష్కలం. ఇతర పోషకాలు యూరిన్ ప్రవాహాన్ని పెంచి కిడ్నీలో రాళ్లను బయటకు పంపడంతో బాగా హెల్ప్ చేస్తాయి. అలాగే ఒంటికి పట్టని నీరును తగ్గిస్తుంది ఈ మొక్క. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్స్ కూడా గలిజేరు చెక్ పెడుతుంది.

**లివర్‌కు ఎంతో మేలు :** గలిజేరులో యాంటీఆక్సిడెంట్లు బాగా ఉంటాయి. అలాగే.. ఇతర మినరల్స్ సైతం ఉంటాయి. దీన్ని తినడం ద్వారా లివర్ చాలా ఆరోగ్యంగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్య ఎదుర్కొనుందుకు సాయపడుతుంది.

**ఎముకల పటుత్వం :** ఈ ఆకుకూరలో కాల్షియం మస్త్ ఉంటుంది. దీన్ని తినడం ద్వారా బోన్స్ బలంగా తయారవుతాయి. కీళ్లనొప్పులు, ఆర్థరైటిస్, కాళ్ల వాపు లక్షణాలను తగ్గించడంలో ఇది చాలా బాగా ఉపయోగపడుతుంది అదేవిధంగా గలిజేరు ఆకుల్లో డయాబెటిస్?ను కంట్రోల్ చేసే గుణం ఉందట.

**చక్కని జీర్ణక్రియ :** ఈ ఆకుకూరలో తింటే జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయంటున్నారు ఆయుర్వేద వైద్యులు. దీన్ని తినడం ద్వారా కడుపు ఉబ్బరం, అజీర్తి మలబద్ధకం సమస్యల నుంచి ఉపశమనం ఉంటుందంటున్నారు. అలాగే ఒబెసిటీని నియంత్రించడానికి ఇందులోని పోషకాలు సాయపడతాయని చెబుతున్నారు.

దీన్ని కూర వండుకుని తినొచ్చు. పప్పులో వేసుకోవచ్చు. కషాయం మాదిరిగా తీసుకోవచ్చు. లేదా ఆకులను ఎండబెట్టి పొడి చేసుకుని.. హాట్ వాటర్‌లో కలిపి తాగొచ్చు.


## తొక్కేకదాని తీసి పారేస్తున్నారా? దీని రహస్యం తెలిస్తే భద్రంగా దాచేస్తారు



శీతాకాలంలో నారింజ పండ్లు పుష్కలంగా అందుబాటులోకి వస్తాయి. చాలా మంది జలుబు, దగ్గు వస్తుందని వీటికి దూరంగా ఉంటారు. విటమిన్ సి పుష్కలంగా ఉండే ఈ పండు తినడం చాలా మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు. నారింజ పండ్లే కాదు, దాని గింజలు, తొక్క కూడా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందట. ముఖ్యంగా నారింజ తొక్క (ఆరెంజ్ పీల్) శరీరానికి ఎలాంటి మేలు చేస్తుందో ఈ కింద తెలుసుకుందాం..

ఆరెంజ్ పీల్స్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఆరెంజ్ తొక్క చర్మం, శ్వాసకోశ సమస్యలను తొలగించడానికి సహాయపడుతుంది. చలికాలంలో నారింజ పండ్లను ఇంటికి తెచ్చుకుంటే, వాటి పై తొక్కను మర్చిపోకుండా తినాలంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇది శరీరానికి ఎన్నో ప్రయోజనాలు కలుగజేస్తుందట. నారింజలో విటమిన్ సితోపాటు వివిధ పోషకాలు ఉంటాయి. నారింజ తొక్కలో ఉండే మినరల్స్ ఆరోగ్యానికి చాలా అవసరం. దీని తొక్కలో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. దీన్ని తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. ఆందోళన మాయమవుతుంది. మూడ్ బాగుంటుంది. హ్యాంగోవర్‌ను తగ్గిస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, చర్మం మెరిసేలా చేస్తుంది. నారింజ తొక్కలో ఫైబర్, విటమిన్ సి, ఫోలేట్, విటమిన్ బి6, కాల్షియం వంటి ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడతాయి. ఆరెంజ్ పీల్స్ లో పాలీఫెనాల్స్ అనే యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇందులో క్యాన్సర్ నిరోధక గుణాలు కూడా ఉన్నాయి. లిమోనెన్ వంటి రసాయన సమ్మేళనాలు నిండుగా ఉంటుంది. ఈ పదార్థాలు క్యాన్సర్‌ను నిరోధించగలవు. నారింజ తొక్క క్యాన్సర్‌తో పోరాడటంలో బలేగా ఉపయోగపడుతుంది. అయితే నారింజ తొక్కను ఎలా తింటారనేది అసలు ప్రశ్న.. దీన్ని నేరుగా తినడం శరీరానికి అంత మంచిది కాదు. నారింజ తొక్క రుచికి చేదుగా ఉంటుంది. ఇలా కాకుండా నేరుగా తినడానికి బదులు నారింజ తొక్కను వేడి నీటిలో వేసి బాగా కడగాలి. ఆ తర్వాత నారింజ తొక్కలను చిన్న ముక్కలుగా కట్‌చేసి సలాడ్‌లు, శాండ్‌విచ్‌లు, స్మూతీస్ వంటి మొదలైన వాటితో కలిపి నేరుగా తినవచ్చు. అంతేకాకుండా, నారింజ తొక్క పొడితో టీ తయారు చేసుకుని తాగవచ్చు. ఆరెంజ్ పీల్ జెల్లీని కూడా తయారు చేసి తినవచ్చు.

## రక్తహీనత సమస్య ఉందా.. అయితే వీటిని తింటే రక్తం అధికంగా తయారవుతుంది!



మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని రకాల విటమిన్లు, మినరల్స్‌తోపాటు ఇతర పోషకాలు కూడా మనకు లభించాలి. అప్పుడే ఎలాంటి రోగం రాకుండా ఉంటాం. ముఖ్యంగా కొన్ని రకాల విటమిన్లు లేదా మినరల్స్ వల్ల పలు లోపాలు ఏర్పడుతుంటాయి. దీంతో అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. అలాంటి వాటిల్లో రక్తహీనత కూడా ఒకటి. రక్తహీనత సాధారణంగా ఐరన్ లోపం వల్ల తలెత్తే సమస్య. ఇది అత్యంత సహజసిద్ధమైంది. చాలా మందికి రక్తహీనత వస్తూనే ఉంటుంది. ఇక స్త్రీలలో అయితే రక్తహీనత వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే రక్తం తయారు అయ్యేందుకు ఐరన్ ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుంది. కనుక ఐరన్ ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. ఐరన్ లోపిస్తే రక్త కణాలు తయారు కావు. దీంతో రక్తహీనత సమస్య వస్తుంది. అయితే ఏయే ఆహారాలను తీసుకోవడం వల్ల ఐరన్ లోపం సమస్యను అధిగమించవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.

### విటమిన్ బి12..

పాలు, పాల ఉత్పత్తులలో విటమిన్ బి12 ఉంటుంది. అలాగే బ్రౌన్ రైస్, పుట్ట గొడుగుల్లో, మటన్, చికెన్, ప్రాన్స్, చేపలు, కోడిగుడ్లలోనూ విటమిన్ బి12 ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాలు తయారు అయ్యేందుకు సహాయ పడుతుంది. కనుక విటమిన్ బి12 అందేలా చూసుకోవాలి. అంటే.. ఆయా ఆహారాలను తరచూ తింటుండాలి. దీంతో ఎర్ర రక్త కణాలు తయారు అవుతాయి. అలాగే వీటిల్లో ఐరన్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది శరీరంలో రక్తం పరిమాణాన్ని పెంచుతుంది. దీంతో రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. ఇక పాలకూరలో ఐరన్ అధికంగా ఉంటుంది. కనుక రోజూ ఆహారంలో పాలకూరను చేర్చుకోవాలి. దీంతో జ్యూస్ తయారు చేసి తాగితే రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు. పాలకూరను తినడం వల్ల విటమిన్ కె కూడా లభిస్తుంది. ఇది రక్తం త్వరగా గడ్డకట్టేలా చేస్తుంది. దీంతో గాయాలు అయినప్పుడు తీవ్ర రక్త స్రావం జరగకుండా ఆపవచ్చు.

### బీట్‌రూట్ జ్యూస్..

బీట్‌రూట్ జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే తీసుకోవడం వల్ల కూడా శరీరానికి ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. బీట్‌రూట్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది రక్తాన్ని తయారు చేయడంతోపాటు శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కొలెస్ట్రాల్, షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. కనుక బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే దానిమ్మ పండ్ల రసం కూడా అద్భుతంగా పనిచేస్తుంది. రోజుకు ఒక దానిమ్మ పండును తినవచ్చు. లేదా ఒక గ్లాస్ దానిమ్మ పండ్ల జ్యూస్ తాగవచ్చు. ఇందులోనూ ఐరన్ సమృద్ధిగానే ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాలు తయారయ్యేందుకు దోహదం చేస్తుంది. కనుక రక్తం తక్కువగా ఉన్నవారు దానిమ్మ పండ్లను తింటుండాలి. లేదా జ్యూస్ అయినా తాగవచ్చు.

### కరివేపాకు..

రోజూ ఉదయాన్నే పరగడుపునే గుప్పెడు కరివేపాకులను తింటుండాలి. వీటిని నేరుగా తినడం ఇష్టంలేనివారు వీటి పొడిని మజ్జిగలో కలిపి కూడా తాగవచ్చు. ఇలా తాగినా కూడా ఐరన్ లభిస్తుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలాగే ఆహారంలో భాగంగా తోటకూర, గోంగూర, చుక్కకూర వంటి ఆకుకూరలను తింటుండాలి. ఇవి కూడా ఐరన్‌ను కలిగి ఉంటాయి. దీంతో రక్తం తయారవుతుంది. రక్తం తయారయ్యేందుకు టమాటాలు కూడా ఎంతగానో పనిచేస్తాయి. రోజూ టమాటా జ్యూస్ తాగవచ్చు. వీటిల్లో లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో వ్యాధులు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. రోజుకు ఒక యాపిల్‌ను తింటున్నా కూడా ఎర్ర రక్త కణాలు తయారు అయ్యేలా చేయవచ్చు. దీంతో రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. ఇలా పలు ఆహారాలను తింటే ఐరన్ లోపం సమస్యను అధిగమించవచ్చు. దీంతో రక్త హీనత తగ్గుతుంది.

## రోజూ చిన్న ఎండు కొబ్బరి ముక్కను తింటే ఏం జరుగుతుందో తెలుసా..?



కొబ్బరికాయలను దేవుడికి భక్తితో సమర్పిస్తుంటారు. అయితే కొబ్బరికాయలను కొట్టిన తరువాత చాలా మంది కొబ్బరిచిప్పలను ఎండబెడుతుంటారు. అనంతరం అందులోని కొబ్బరిని వంటల్లో వాడుతుంటారు. ఇక మార్కెట్‌లో మనకు ఎండు కొబ్బరి కూడా లభిస్తుంది. వీటిని కూడా మనం వాడుతుంటాం. చాలా మంది ఎండు కొబ్బరిని మసాలా వంటకాలు లేదా స్వీట్ల తయారీలో ఉపయోగిస్తారు. అయితే వాస్తవానికి ఎండు కొబ్బరి ఎన్నో పోషకాలను కలిగి ఉంటుంది. దీన్ని రోజూ తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు చెబుతున్నారు. రోజూ చిన్న ఎండు కొబ్బరి ముక్కను తిన్నా చాలు ఎంతో ప్రయోజనం ఉంటుందని వారు అంటున్నారు. రోజూ ఎండు కొబ్బరిని తినడం వల్ల ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### షుగర్ లెవల్స్..

రోజూ చిన్న ఎండు కొబ్బరి ముక్కను తింటుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. ఎండు కొబ్బరిలో ఉండే సమ్మేళనాలు మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తాయి. దీని వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. అలాగే ఎండు కొబ్బరిని తింటే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడి శుభ్రంగా మారుతుంది. ముఖ్యంగా గ్యాస్, మలబద్దకం, అసిడిటీ. కడుపు ఉబ్బరం, పొట్టలో అసౌకర్యం వంటి సమస్యలు ఉండవు. అలాగే వికారంగా ఉండడం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు ఉన్నవారు ఎండు కొబ్బరిని తింటుంటే ఫలితం ఉంటుంది.

### రోగ నిరోధక శక్తి..

ఎండు కొబ్బరిలో యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల దీన్ని తిన్నే మనకు బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ నుంచి రక్షణ లభిస్తుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గుతాయి. అలాగే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఎండు కొబ్బరిని తినడం వల్ల శరీరంలో ఉండే కొవ్వు కరుగుతుంది. దీని వల్ల అధిక బరువు తగ్గుతారు. ఎండు కొబ్బరిని తినడం వల్ల ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఎండు కొబ్బరిని రోజూ కొద్దిగా తిన్నా చాలు మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. మూత్రం సాఫీగా జారీ అవుతుంది.

### గుండె ఆరోగ్యానికి..

ఎండు కొబ్బరిని తింటే శరీరంలోని ఎల్‌డీఎల్ (చెడు కొలెస్ట్రాల్) తగ్గుతుంది. హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్) పెరుగుతుంది. దీంతో రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా కాపాడుకోవచ్చు. ఇక ఎండు కొబ్బరిని తింటే క్యాల్షియం, మాంగనీస్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. ముఖ్యంగా వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియో పోరసిస్ సమస్య రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. ఇలా ఎండు కొబ్బరిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు. అయితే దీన్ని మరీ ఎక్కువగా తినకూడదు. రోజూ చిన్న ముక్కను తింటే చాలు, అనేక లాభాలను పొందవచ్చు.

# బిజినెస్

## బ్యాంకింగ్ ఆటో స్టాక్స్ ఎఫెక్ట్..
## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు



అంతర్జాతీయ బలహీన సంకేతాల నేపథ్యంలో సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ -30 ఇండెక్స్ సెన్సెక్స్ 450.94 పాయింట్లు పతనమై 78,248.13 పాయింట్ల వద్ద స్థిర పడింది. అంతర్గత ట్రేడింగ్‌లో 79,092.70 పాయింట్ల గరిష్ట స్థాయి నుంచి 78,077.13 పాయింట్ల కనిష్ట స్థాయి మధ్య తచ్చాడింది. మరోవైపు, ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 168.50 పాయింట్లు నష్టంతో 23,644.90 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో నిఫ్టీ 23,915.35 పాయింట్ల గరిష్ట స్థాయి నుంచి 23,618.90 పాయింట్ల మధ్య ట్రేడయింది. బ్యాంకింగ్, ఆటో స్టాక్స్ అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. ఐసీఐసీఐ బ్యాంకు, హెచ్డీఎఫ్సీ బ్యాంకు స్టాక్స్‌తో సూచీలు పతనం అయ్యాయి. బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్‌లో టాటా మోటార్స్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) షేర్లు పతనం అయ్యాయి. మరోవైపు, జోమాటో, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, సన్ ఫార్మా, ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్లు లబ్ధి పొందాయి. ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ నాలుగు పైసలు నష్టంతో రూ.85.52 వద్ద స్థిర పడింది. మరోవైపు, అంతర్జాతీయంగా క్రూడాయిల్ బ్యారెల్ 73.98 డాలర్లు, ఔన్స్ బంగారం 2625 డాలర్లు పలికింది. బేర్' చూపులతో ఎన్ఎస్ఈ-50లోని 50 స్టాక్స్ లో 38 నష్టాల్లోనే ముగిశాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, హిందాల్కో, టాటా మోటార్స్, ట్రెంట్, విప్రో తదితర సంస్థలు 2.32 శాతం వరకూ నష్టపోయాయి. మరోవైపు అదానీ ఎంటర్‌ప్రైజెస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, శ్రీరాం ఫైనాన్స్, ఇండస్ఇండ్ బ్యాంక్ సహా 11 స్టాక్స్ 7.26 శాతం వరకూ లాభ పడ్డాయి. బ్రాడర్ మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఇండెక్స్ 0.37 శాతం లబ్ధి పొందగా, నిఫ్టీ స్మాల్ క్యాప్-100 ఇండెక్స్ 0.62 శాతం పతనమైంది. వివిధ సెక్టార్ల ఇండెక్సుల్లో మిశ్రమ ధోరణి కనిపించింది. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంకు, నిఫ్టీ ఆటో, నిఫ్టీ ఫైనాన్సియల్స్, నిఫ్టీ మీడియా, నిఫ్టీ మెటల్స్, నిఫ్టీ రియాల్టీ తదితర ఇండెక్స్‌లు 1.87 శాతం వరకూ నష్టపోగా, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ, నిఫ్టీ ఐటీ, నిఫ్టీ ఫార్మా, నిఫ్టీ హెల్త్ కేర్, నిఫ్టీ టెలికం ఇండెక్స్‌లు 1.62 శాతం వరకూ లాభ పడ్డాయి.

# బీమా సేవలు బాగోలేవా..

## అయితే పోర్టబిలిటీతో మరో పాలసీ తీసుకోండిలా..

బీమాతో వచ్చే భరోసానే వేరు. ప్రధానంగా ఓ మంచి ఆరోగ్య బీమా పాలసీ.. అత్యవసర సమయాల్లో కొండంత అండగా నిలుస్తుంది. అయితే అదే పాలసీ.. సరైన కవరేజీ ఇవ్వకున్నా, సదరు బీమా సంస్థ సేవలు అసంతృప్తికరంగా ఉన్నా అనవసరపు భారమే అవుతుంది. అందుకే మన అంచనాలకు తగువిధంగా లేని ఆరోగ్య బీమా పాలసీలను పోర్టబిలిటీ ద్వారా మార్చుకునే సౌలభ్యం ఇప్పుడున్నది. అది ఎలాగో మీకు తెలుసా?

**ఆరోగ్య బీమా పోర్టబిలిటీ అంటే?**

ఆరోగ్య బీమా పోర్టబిలిటీ.. పాలసీదారులకు తమ ప్రస్తుత హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని బీమా ప్రయోజనాలు ఏ రకంగా దెబ్బతినకుండా మరో కొత్త ఇన్సూరర్‌కు మార్చుకునేలా సహాయపడుతుంది. నో-క్లెయిం బోనస్, వెయిటింగ్ పీరియడ్ క్రెడిట్, ఇతర లాభాలను యథతథంగా ఉండేలా చేస్తుంది. ఉదాహరణకు మీకు ఓ రూ.10 లక్షల ఆరోగ్య బీమా ఉన్నది. ఎన్నో ఏండ్లుగా దీనికి ప్రీమియంలు చెల్లిస్తూనే ఉన్నారు. క్రమేణా ఆ ప్రీమియంలు పెరుగుతున్నా.. మీకు మీ బీమా సంస్థ క్లెయింలను సెటిల్మెంట్ చేస్తున్న తీరు మాత్రం నచ్చడం




లేదు. ఈ సమయంలోనే రూ.15 లక్షల కవరేజీతో మరో బీమా సంస్థలో ఓ పాలసీ మీ దృష్టికొచ్చింది. పైగా దీనికి ఇప్పుడున్న ప్రీమియంల కంటే తక్కువే. దాంతో కొత్త పాలసీకి మారాలనుకున్నారు. అప్పుడు పోర్టబిలిటీ సదుపాయాన్ని ఎంచుకోవచ్చు. దీనివల్ల మీ బీమా కవరేజీ రూ.10 లక్షల నుంచి 15 లక్షలకు పెరుగుతుంది. పాత పాలసీలో ఏవైనా నో-క్లెయిం బోనస్‌లున్నా అవీ వర్తిస్తాయి. అలాగే ప్రీమియంలూ తగ్గుతాయి. నెట్‌వర్క్ హాస్పిటల్స్, మెటర్నిటీ లేదా తీవ్ర అనారోగ్య సమస్యల కవరేజీ కూడా బాగుంటుంది.

గుర్తుంచుకోండి..

ప్రస్తుత పాలసీ గడువు ముగియడానికి కనీసం 45 రోజుల ముందుగానే మీరు కోరుకున్న కొత్త సంస్థకు బీమా పోర్టబిలిటీ విజ్ఞప్తిని చేసుకోవడం మంచిది.

పోర్టబిలిటీ ద్వారా ఆన్‌లైన్‌లో ఆరోగ్య బీమాను తీసుకోవాలనుకుంటే ప్రీమియం రేట్లు, కవరేజీ, నెట్‌వర్క్ హాస్పిటల్స్, క్లెయిం సెటిల్మెంట్ రేషియో వంటివి వివిధ సంస్థల్లో ఎలా ఉన్నాయో క్షుణ్ణంగా పరిశీలించండి. ఇందుకోసం ఆయా సంస్థల వెబ్‌సైట్లు, మొబైల్ యాప్స్‌ను వాడుకోండి.

పోర్టబిలిటీ ఫారంలో మీ ఆరోగ్య సమస్యల వివరాలు, ప్రస్తుత పాలసీ, గత క్లెయింలు తదితర సమాచారాన్ని దాచకుండా ఇవ్వండి.

సంప్రదాయ పద్ధతిలో మీ ప్రస్తుత బీమా పాలసీని ఇతర సంస్థల్లోకి మార్చుకోవాలనుకుంటే ఆయా కంపెనీల ఆఫీసులను సంప్రదించడం ఉత్తమం.

# ఇంటర్ ఫెయిల్.. 7 రోజుల్లో రూ.336 కోట్లు

విజయానికి కృషి, సహనం అవసరం. ఈ రెండూ కలిస్తేనే మీరు విజయ శిఖరాలను చేరుకుంటారు. మన దేశంలో ఇప్పటి వరకు చాలా మంది కష్టపడి, సహనంతో, తెలివితేటలతో విజయాలు సాధించారు. అందుకే వారికి పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. అలాంటి ఒక వ్యక్తి గురించి తెలుసుకుందాం. 12వ తరగతిలో ఫెయిలైనా కోట్లాది వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నాడు. ఆ వ్యాపారి పేరు గిరీష్ మాతృభూతం . గిరీష్ మాతృభూతం 12వ తరగతి ఉత్తీర్ణత సాధించకపోయినా నేడు కోట్లాది రూపాయలకు యజమాని. గిరీష్ తన 12వ తరగతిలో ఫెయిల్ అతని కుటుంబం, స్నేహితులు అతన్ని హేళను చేశారట. అందరు కూడా ఒక విధంగా చూసేవారట. నువ్వు ఫెయిల్ అయ్యావు కాబట్టి ఇప్పుడు రిక్షా నడుపుకోవాల్సి ఉంటుంది.. నువ్వు ఇంకేమీ చేయలేవు' అని ఎంతో మంది అవమానించారట. కానీ గిరీష్ పట్టు వదలలేదు. తనను తాను నమ్ముకుని ముందుకు సాగాడు.

ఎడతెగని ప్రయత్నాల తర్వాత గిరీష్‌కి హెచ్‌సిఎల్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. దీని తరువాత అతను సాఫ్ట్‌వేర్ కంపెనీ జోహోలో లీడ్ ఇంజనీర్‌గా పనిచేయడం ప్రారంభించాడు. ఐటీ సెక్టార్‌లో పనిచేయడం వల్ల ఈ రంగంలో ఎన్నో విషయాలను తెలుసుకోగలిగాడు. ఈ అనుభవంతో 2010లో గిరీష్ తన సొంత కంపెనీని ప్రారంభించారు. దానిపేరే 'ఫ్రెష్‌వర్క్స్'. ఫ్రెష్‌వర్క్స్ అనేది %ఖ% సొల్యూషన్స్ అందించే



సంస్థ. కంపెనీ ప్రస్తుత విలువ రూ.53000 కోట్లు. 2010 నుంచి 2018 వరకు ఎనిమిదేళ్ల కాలంలో గిరీష్ కంపెనీ భారీ లాభాలను ఆర్జించింది. 2018 నాటికి కంపెనీకి 125 దేశాలలో 100,000 కంటే ఎక్కువ మంది కస్టమర్‌లు ఉన్నారు. ప్రస్తుతం ఫ్రెష్‌వర్క్స్‌లో గిరీష్‌కు 5.229 శాతం వాటా ఉంది. ఆయన మొత్తం ఆస్తులు దాదాపు రూ.2,369 కోట్లు.

గిరీష్ గత వారంలో ఫ్రెష్‌వర్క్స్ షేర్లను విక్రయించారు. అతను 7 రోజుల్లో మొత్తం %వి%39.6 మిలియన్ షేర్లను విక్రయించాడు. దీని ప్రకారం, అతను ఒక వారంలో రూ.336 కోట్లకు పైగా సంపాదించాడు. దీనితో పాటు, పరిశ్రమలో ప్రముఖ పేరుగా మారిన ఫ్రెష్‌వర్క్స్‌తో గిరీష్ (సాఫ్ట్‌వేర్‌గా సర్వీస్) వ్యాపారంలోకి ప్రవేశించారు.

వ్యాపారం అంటే ఏమిటి?

కంపెనీలు తమ వినియోగదారులకు ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను అందిస్తాయి. సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేసి ఇన్‌స్టాల్ చేయడానికి బదులుగా, కస్టమర్‌లు సొల్యూషన్‌ని ఉపయోగించడానికి సబ్‌స్క్రయిబ్ చేస్తారు. ఇది అనేక రకాల సౌకర్యాలను అందిస్తుంది. ఇది వారి వ్యాపారాన్ని పెంచుకోవడం సులభం చేస్తుంది.

# సాోర్ట్స్

# నాలుగో టెస్ట్‌లో ఓటమి

## సంక్లిష్టంగా మారిన టీమిండియా ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ ఆశలు

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టెస్ట్‌లో భారత జట్టు 184 పరుగుల తేడాతో ఘోర పరాజయం పాలైంది. ఈ ఓటమితో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరాలన్న భారత జట్టు అవకాశాలపై దెబ్బ కొట్టింది. ఇప్పటికీ ఫైనల్ ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నా.. అంత తేలిగ్గా మాత్రం కుదరదు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ లో ఓటమి తర్వాత పాయింట్ల పట్టికలో భారతదేశం మూడో స్థానంలో ఉండగా.. ఆస్ట్రేలియా రెండో స్థానంలో ఉన్నది. దక్షిణాఫ్రికా జట్టు పాకిస్థాన్‌ను ఓడించి ఫైనల్‌కు అర్హత సాధించింది. ప్రస్తుతం కేవలం రెండోస్థానం కోసం మాత్రమే పోరు కొనసాగనున్నది. ప్రస్తుతం ఫైనల్‌కు చేరేందుక ఆస్ట్రేలియా జట్టుకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వరుసగా రెండుసార్లు ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ ఆడిన టీమిండియాకు మూడోసారి ఫైనల్ ఆడే అవకాశాలు తక్కువగానే ఉన్నాయి. మెల్‌బోర్న్ టెస్టులో 340 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 155 పరుగులకు కుప్పకూలింది. భారత బ్యాటర్లు మూడు సెషన్లలో ఆసిస్ బౌలర్లను దీటుగా ఎదుర్కోలేకపోయారు. దాదాపు 13 ఏళ్ల తర్వాత మెల్‌బోర్న్‌లో




టీమిండియా టెస్టులో ఓడిపోయింది. ఇంతకు ముందు 2011లో చివరిసారిగా ఓడింది. ఈ విజయంతో ఐదు టెస్టుల సిరీస్‌లో ఆస్ట్రేలియా 2-1 ఆధిక్యంలో నిలిచింది. చివరి టెస్ట్ జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా జరుగనున్నది. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు టీమిండియా.. న్యూజిలాండ్‌తో స్వదేశంలో టెస్ట్ సిరీస్ ఆడగా.. ఓటమిపాలైంది. పెర్త్ టెస్టులో ఆస్ట్రేలియాను ఓడించిన భారత్, అడిలైడ్ టెస్టులో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. బ్రిస్బేన్ టెస్ట్ డ్రాగా ముగియగా.. మెల్‌బోర్న్ టెస్టులో ఓటమితో భారత్ 1-2 తేడాతో వెనుకంజలో ఉన్నది. ఈ క్రమంలో భారత్ ఇతర జట్ల ఫలితాలపైనే ఆధారపడాల్సి పరిస్థితి ఎదుర్కొంది.

సిడ్నీలో జరిగే టెస్టులో తప్పనిసరిగా విజయం సాధించాల్సిందే. మ్యాచ్‌ను డ్రా చేసుకున్నా.. ఓడిపోయినా ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ రేసు నుంచి తప్పుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. రోహిత్ కెప్టెన్సీలో గత రెండునెలల్లో ఆడిన ఆరు టెస్టుల్లో టీమిండియాకు ఇది ఐదో టెస్ట్ ఓటమి. న్యూజిలాండ్‌పై వైట్‌వాష్‌కు గురవగా.. అడిలైడ్, మెల్‌బోర్న్ టెస్టుల్లోనూ ఓటమిపాలైంది. ఫైనల్ భారత్ ఆశలు సజీవంగా ఉండాలంటే సిడ్నీ టెస్టులో ఎలాగైనా గెలవాల్సిందే. ఐదో టెస్టులో భారత్ గెలిస్తే సిరీస్ 2-2తో సమం అవుతుంది. ఈ సిరీస్ తర్వాత ఆస్ట్రేలియా జట్టు.. శ్రీలంకతో రెండు టెస్టులు ఆడుతుంది. ఈ సిరీస్‌లో ఆసిస్‌ను శ్రీలంక ఓడిస్తే.. కంగారు జట్టుకు ఇబ్బందికరంగా మారింది. బోర్డర్ ట్రోఫీని డ్రా చేసుకుంటే.. భారత్ 55.26 పాయింట్లతో ఉంటే.. శ్రీలంకపై ఓటమితో ఆస్ట్రేలియా పాయింట్లు 54.26గా మారుతాయి. అయితే, ఆస్ట్రేలియా.. శ్రీలంకతో టెస్టు సిరీస్‌ను డ్రాగా ముగిస్తే 56.48 పాయింట్లతో ఆస్ట్రేలియా ఫైనల్ చేరుకని భారత్ రేసు నుంచి తప్పుకుంటుంది.

# మానసిక వేదన మిగిల్చింది.. ఓటమిపై రోహిత్ శర్మ

మెల్‌బోర్న్: మెల్‌బోర్న్‌లో జరిగిన టెస్టులో ఇండియా దారుణంగా ఓడింది. 184 రన్స్ తేడాతో ఆస్ట్రేలియా ఆ టెస్టులో విజయం సాధించింది. ఆ మ్యాచ్ ముగిసిన తర్వాత మీడియాతో కెప్టెన్ రోహిత్ శర్మ మట్లాడాడు. బాక్సింగ్ డే టెస్టులో ఓటమి మానసిక ఆందోళన కలిగించిందన్నాడు. అనుకున్నది చేయలేనప్పుడు మానసిక సంఘర్షణ ఉంటుందని రోహిత్ తెలిపాడు. ఈ సిరీస్‌లో రోహిత్ కూడా సరిగా ఆడలేకపోవడంతో అతనిపై కూడా విమర్శలు అధికమయ్యాయి. ఆరు ఇన్నింగ్స్‌లో అతను కేవలం 31 రన్స్ మాత్రమే చేశాడు. ఓటమి డిస్టర్బింగ్‌గా ఉందని, వ్యక్తిగత లోపాలపై దృష్టి పెట్టాలన్నాడు. బాక్సింగ్ డే టెస్టు నిరాశపరిచిందని, మ్యాచ్‌లు గెలిచేందుకు మార్గాలు




ఉంటాయని, కానీ ఆ మార్గాలను అన్వేషించలేకపోయామని రోహిత్ పేర్కొన్నాడు. చివర వరకు పోరాడాలని నిశ్చయించామని, కానీ దురదృష్టవశాత్తు అలా చేయలేకపోయినట్లు చెప్పాడు. సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా ఓ దశలో 90 రన్స్‌కే ఆరు వికెట్లను కోల్పోయింది. కానీ ఆ తర్వాత చివరి వికెట్‌కు భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పిన ఆస్ట్రేలియా.. భారీ ఆధిక్యాన్ని కూడా నమోదు చేసింది. ఆ పరిస్థితులను సరిగా వినియోగించుకోలేకపోయినట్లు రోహిత్ తెలిపాడు. విపత్కర పరిస్థితుల్లో చాలా పటిష్టమైన ఆటను ఆడాలన్న ఉద్దేశంతో ఉన్నామని, కానీ అనుకున్న రీతిలో రాణించలేకపోయామన్నాడు. రూమ్‌కు వెళ్లిన తర్వాత ఎలా ఓ జట్టుగా పోరాడాలన్న ఆలోచన చేసినట్లు రోహిత్ చెప్పాడు. మా దగ్గర ఉన్నవన్నీ మేం ప్రయోగించాం, వాళ్లు కూడా తీవ్రంగా పోరాడారు, ఆ చివరి వికెట్ భాగస్వామ్యం మొత్తం మ్యాచ్‌ను మార్చేసిందన్నాడు.

## బాక్సింగ్ డే టెస్టు రికార్డు బ్రేక్..
## మ్యాచ్‌ను వీక్షించిన
## 3.73 లక్షల మంది ప్రేక్షకులు




మెల్‌బోర్న్: మెల్‌బోర్న్ క్రికెట్ మైదానంలో కొత్త రికార్డు నమోదు అయ్యింది. అత్యధిక సంఖ్యలో ఆస్ట్రేలియా, భారత్ మధ్య జరిగిన టెస్టు మ్యాచ్‌ను ప్రేక్షకులు వీక్షించారు. సుమారు 3,73,691 మంది మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించినట్లు రికార్డు నమోదైంది. బ్రాడ్‌మ్యాన్ కాలం నాటి రికార్డును ప్రేక్షకులు బ్రేక్ చేసినట్లు చెబుతున్నారు. ఎంసీజీలో ఇంత సంఖ్యలో ప్రేక్షకులు హాజరుకావడం ఇదే మొదటిసారి. ఇవాళ ఫైనల్ రోజు అత్యధికంగా 74,362 మంది ప్రేక్షకులు ప్రత్యక్షంగా మ్యాచ్‌ను వీక్షించారు. దిగ్గజ బ్యాటర్ డాన్ బ్రాడ్‌మ్యాన్ కాలంలో కూడా ఈ స్థాయిలో ప్రేక్షకులు ఎంసీజీ చేరుకోలేదని రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. మొత్తం అయిదు రోజుల్లో 373,691 మంది హాజరైనట్లు ఎంసీజీ అధికారులు తేల్చారు. ప్రతి రోజు రికార్డు స్థాయిలో ప్రేక్షకులు హాజరయ్యారు. ఆసక్తికరంగా సాగిన ఫైనల్ రోజు.. భారత్ చివరి సెషన్‌లో తడబడింది. ఆ సెషన్‌లో ఏడు వికెట్లను కోల్పోయింది. దీంతో ఇండియా 184 రన్స్ తేడాతో బాక్సింగ్ డే టెస్టులో ఓటమి చవిచూసింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా 2-1 తేడాతో ఆధిక్యంలో ఉన్నది. జనవరి 3వ తేదీ నుంచి అయిదవ టెస్టు మ్యాచ్ జరగనున్నది. 87 ఏళ్ల క్రితం బ్రాడ్‌మాన్ ఆడుతున్న రోజుల్లో భారీ సంఖ్యలో ఎంసీజీకి ప్రేక్షకులు వచ్చారు. 1937లో ఇంగ్లండ్‌తో ఆరు రోజుల పాటు జరిగిన టెస్టు మ్యాచ్‌ను రికార్డు స్థాయిలో వీక్షించారు. ఆ మ్యాచ్‌ను సుమారు 350534 మంది వీక్షించారు. ఇప్పుడు ఆ రికార్డును భారత్, ఆసీస్ మ్యాచ్ బ్రేక్ చేసింది.



# ఆమెతో పనిచేస్తే.. మాయలో పడిపోవాల్సిందే..

## అలియాపై జిగ్రా దర్శకుడి ఇంట్రెస్టింగ్ కామెంట్స్

'అలియాభట్ ఓ మాయ.. ఒక్కసారి ఆమెతో పనిచేస్తే ఆ మాయలో ఎవరైనా పడిపోవాల్సిందే. ఆమె ఆరా మనల్ని కూడా కమ్మేస్తుంది.' అంటున్నారు దర్శకుడు వాసన్‌బాల. ఇటీవలే అలియాతో ఆయన 'జిగ్రా' సినిమా తెరకెక్కించారు. ఫలితం ఆశించిన స్థాయిలో లేకపోయినా.. అలియాతో పనిచేశానన్న తృప్తి మాత్రం 'జిగ్రా' వల్ల లభించిందని ఆయన అన్నారు. ' 'జిగ్రా' సీరియస్ సబ్జెక్ట్. ఆ కథలో కామెడీ లేదు. కానీ సెట్ అంతా ఎప్పుడు కామెడీగా ఉండేది. కారణం అలియాభట్. తను నవ్వుతూ అందర్నీ నవ్విస్తూ ఓ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని క్రియేట్ చేయడం అలియా స్పెషాలిటీ. ఆమెతో ఒక్కసారి పనిచేశాక.. మళ్లీ ఇంకొకరితో పనిచేయడం చాలా కష్టం. ఎందుకంటే తనే గుర్తుకొస్తుంటుంది..' అంటూ మాట్లాడారు వాసన్‌బాలా. దీనిబట్టి అలియా మాయ ఏ రేంజ్‌లో ఉంటుందో అర్థంచేసుకోవచ్చు.



# 'గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా ఏపీ డిప్యూటీ సీఎం!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ్ – శంకర్ – దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. ప్రీ రిలీజ్ వేడుకను ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించబోతున్న విషయం తెలిసిందే. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను టీం ఇన్వైట్ చేయనున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే ఇదే విషయంపై నిర్మాత దిల్ రాజు నేడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో మంగళగిరి జనసేన కార్యాలయంలో భేటీ అయ్యాడు. దిల్ రాజు గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చీఫ్ గెస్ట్‌గా పవన్ రావాలని దిల్ రాజు కోరడంతో జనసేనాని ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. ఇక ఈ ప్రీ రిలీజ్ వేడుకను జనవరి 04న రాజమండ్రిలో నిర్వహించబోతున్నట్లు సమాచారం.




# చెంచుల యువరాణిగా ప్రీతి ముకుందన్.. 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్

ఒకవైపు ఫ్యామిలీ గొడవలతో సతమవుతున్న మంచు ఫ్యామిలీ.. మరోవైపు తమ కలల ప్రాజెక్ట్ కన్నప్పను పూర్తి చేసే పనిలో పడింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు.

హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న ప్రీతి ముకుందన్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో ప్రీతి కన్నప్ప ఇష్టసఖి, చెంచుల యువరాణి నెమలి పాత్రలో నటిస్తుంది. "అందంలో సహజం.. తెగింపులో సాహసం.. ప్రేమలో అసాధారణం.. భక్తిలో పారవశ్యం.. కన్నప్పకి సర్వస్వం చెంచుల యువరాణి నెమలి అంటూ" ప్రీతి ముకుందన్ ఫస్ట్‌లుక్‌ను పంచుకుంది

# ముస్లిం నుంచి క్రైస్తవ మతాన్నికి మారడానికి కారణం ఇదే



రెజీనా కసాండ్రా.. ఈ అమ్మడి గురించి ప్రత్యేకంగాపరిచయం చేయాల్సిన అవసరం లేదు. రెజీనా పుటింది ముస్లిం కుటుంబంలో కానీ ఆతర్వాత క్రైస్తవ మతాన్ని స్వీకరించింది. తాజాగా రెజీనా కసాండ్రా ముస్లిం కుటుంబంలో పుట్టి క్రైస్తవ మతాన్ని స్వీకరించడానికి గల కారణాన్ని వెల్లడించింది. నటి రెజీనా కసాండ్రా 1990 డిసెంబర్ 13న చెన్నైలో జన్మించింది. 9 సంవత్సరాల వయస్సులో, ఆమె పిల్లల టీవీ ఛానెల్ లో యాంకర్‌గా తన కెరీర్ ప్రారంభించింది. ఆమె ముద్దుముద్దు మాటలు అభిమానుల దృష్టిని ఆకర్షించాయి. 14 సంవత్సరాల వయస్సులో, నటి రెజీనా కసాండ్రా నటుడు ప్రసన్న, లైలా జంటగా నటించిన తమిళ చిత్రం 'కంద నాన్ మూ'లో లైలా చెల్లెలుగా నటించింది.ఆ తర్వాత 2012లో తెలుగులో 'శివ మనసుల శ్రుతి' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది రెజీనా కసాండ్రా. ఈ చిత్రంలో తన నటనకు సైమా ఉత్తమ తొలి నటి అవార్డును గెలుచుకుంది. 2019లో 'ఏక్ లత్కీ కో దేకా దో' సినిమాతో హిందీలో అడుగు పెట్టింది. ఇలా తమిళ్, తెలుగు, హిందీ భాషల్లో సినిమాలు చేసింది. తమిళంలో పెద్దగా విజయం సాధించకపోయినా తెలుగులో మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. నటి రెజీనా కసాండ్రా ప్రస్తుతం మిజ్ తిరుమేని దర్శకత్వంలో ఓ సినిమా చేస్తుంది. ఈ చిత్రంలో అజిత్ కుమార్ హీరోగా నటిస్తున్నాడు. ఈ చిత్రం పొంగల్ పండుగకు ముందు 2025 జనవరిలో విడుదల కానుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నటి రెజీనా ముస్లింగా పుట్టిన తర్వాత క్రిస్టియన్‌గా ఎందుకు మారిందని చెప్పుకొచ్చింది. ఇది ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. మా నాన్న ముస్లిం, అమ్మ క్రిస్టియన్. వీరిద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. అలా పుట్టినప్పటి నుంచి 6 ఏళ్ల వరకు ముస్లిం అమ్మాయిగానే పెరిగాను. ఆ తర్వాత మా తల్లిదండ్రులు విడాకులు తీసుకుని విడిపోవడంతో నేను మా అమ్మ దగ్గరే ఉండాల్సి వచ్చింది. మా అమ్మకు ఇస్లాం గురించి ఏమీ తెలియదు. కాబట్టి ఆమె నన్ను క్రైస్తవ మతాన్ని అనుసరించమని అడిగాడు. ఆ తర్వాతే నేను చర్చిలో బాప్టిజం పొంది క్రైస్తవ మతంలోకి మారానని ఆ ఇంటర్వ్యూలో తెలిపింది రెజీనా.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,